
epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

యాదాద్రి
భువనగిరి

సోమవారం ● 21 ఆగస్టు 2017



16

● యాదాద్రికి పోటెత్తిన భక్తులు





యాదాద్రి ఆలయ తిరువీధుల్లో భక్తుల రద్దీ, ఇన్‌సెట్లో స్వామివారు

శ్రావణమాసం ముగుస్తుండడం, వారాంతం కావడంతో ఆదివారం యాదాద్రి క్షేత్రం భక్తులతో కిక్కిరిసింది. లక్ష్మీనరసింహ స్వామి నిత్య కల్యాణం, అష్టోత్తర పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. స్వామి ధర్మదర్శనానికి నాలుగు గంటల సమయం పట్టినట్లు భక్తులు తెలిపారు.

వివరాలు 16 లో...

పరిహారంపై తేల్చకుంటే...

సమరమే..

- బస్వాపూర్, గంధమల్ల రిజర్వాయర్ల భూసేకరణ సన్నాహాలు..
- రేపు రాయిగిరిలో ప్రజాభిప్రాయ సేకరణ
- నష్టపరిహారంపై స్పష్టమైన హామీ ఇచ్చాకే సర్వేకు అంగీకరిస్తాం
- మూకుమ్మడిగా కాదు.. ముంపు గ్రామాల్లో సమావేశాలకు డిమాండ్
- నిర్వాసితులకు అండగా.. ఉద్యమానికి విపక్షాల సన్నద్ధం


కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా జిల్లాలోని గంధమల్ల, బస్వాపూర్‌లలో నిర్మించనున్న భారీ రిజర్వాయర్లకు అడుగడుగునా ఆటంకాలే ఎదురవుతున్నాయి. టెండర్ల ప్రక్రియ ముగియడంతో భూసేకరణకు సిద్ధమైన అధికారుల ముందు అనేక సవాళ్లు నిలిచాయి. తమ పరిహారంపై స్పష్టమైన హామీ ఇచ్చి, పునరావాసన చర్యలు చేపట్టిన తర్వాతే భూసేకరణ ప్రారంభించాలని ఆయా గ్రామాల ముంపు బాధితులు డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఈ నెల 22న భువనగిరి మండలం రాయిగిరి సమీపంలోని ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్న బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో నిర్వాసితులు రిజర్వాయర్ల నిర్మాణానికి సమ్మతిస్తారా.. లేక వ్యతిరేకించి సమరబాట పడతారా అనే అంశం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

● ఆంధ్రజ్యోతి- యాదాద్రి / భువనగిరి రూరల్

వివరాలు స్ప్రెడ్ లో...



ముంపునకు గురికానున్న గంధమల్ల గ్రామం



రిజర్వాయర్‌గా మారనున్న బస్వాపురం చెరువు



బీయన్ తిమ్మాపురం గ్రామ వ్యూ



బోనాల సందడి

లోపలి పేజీల్లో...

2



రైతులకందని
రుణమాఫీ

- ఉమ్మడి జిల్లాలో ఏడు బ్యాంకులకు విడుదల కాని నాలుగో విడత నిధులు
- అన్నదాత నెత్తిన వడ్డీల భారం

(మోత్కూరు)

ప్రభుత్వం ప్రకటించిన నాలుగో విడత రుణ మాఫీ నిధులు రైతులకు నేటికీ అందక వారు రుణాల రెన్యువల్‌కు నోచుకోవడం లేదు. ఫలితంగా రైతులపై వడ్డీ భారం పెరుగుతూనే ఉంది.

ఆధునిక గురుకులాల ఏర్పాటుకు..
సర్వేల్ స్ఫూర్తి

- విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం
- ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, విద్యుత్ మంత్రి జగదీష్‌రెడ్డి
- సర్వేల్‌లో రూ.18.61 కోట్లతో పలు పనులకు శంకుస్థాపన

3



సమావేశంలో మాట్లాడుతున్న కడియం

రైతులకందని రుణమాఫీ



- ఉమ్మడి జిల్లాలో ఏడు బ్యాంకులకు విడుదల కాని నాలుగో విడత నిధులు
- మోత్కూరు ఎస్‌బీఐలో జరగని రుణాల రెన్యువల్
- రైతుల నెత్తిన వడ్డీల భారం

(మోత్కూరు)

టీఆర్‌ఎస్ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన మేరకు ప్రభుత్వం రాష్ట్రంలో సంవత్సరానికి 25శాతం చొప్పున నాలుగు విడతలుగా రైతులకు రుణమాఫీ చేసింది. ఒక్కో రైతుకు రూ.లక్ష వరకు రుణమాఫీ చేసినప్పటికీ రుణం పూర్తిగా ఒకేసారి మాఫీ చేయకపోవడం, నాలుగు విడతలుగానైనా సరే సంవత్సరం లోపు నిధులు విడుదల చేయకపోవడంతో పంట రుణాలు పొందిన రైతులకు వడ్డీ మాఫీ(జీరో వడ్డీ) లభించక రుణభారం పెరిగింది. గత అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్షాలు ఈ విషయమై ప్రభుత్వాన్ని నిలదీయగా వడ్డీ తామే భరిస్తామని ప్రకటించింది. ఒకవైపు ప్రభుత్వం భరిస్తామన్న వడ్డీ నిధులు విడుదల కాక పలువురు రైతులు బాధపడుతుండగా మరోవైపు జిల్లాలో ఇంకా సుమారు 25 వేల మంది రైతులకు నేటికీ నాలుగో విడత రుణమాఫీ అందక వారు రుణాల రెన్యువల్‌కు నోచుకోవడం లేదు. రైతులపై వడ్డీ భారం పెరుగుతూనే ఉంది.

మూడు మాసాలు గడిచినా...

రాష్ట్ర ప్రభుత్వం గత జూన్‌లో బ్యాంకులకు నాలుగో విడత (25శాతం)రుణమాఫీ నిధులు విడుదల చేసింది. ఈ నిధులతో రైతుల రుణమాఫీ పూర్తయినట్టు లెక్క. కాగా ప్రభుత్వం తగినన్ని నిధులు విడుదల చేయకపోవడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆరేడు బ్యాంకుల్లో సుమారు 25 వేల మంది రైతులకు సుమారు రూ.21 కోట్ల రుణమాఫీ జరగలేదని తెలుస్తున్నది.

ఉమ్మడి జిల్లాకు రూ.77 కోట్లు రావాల్సి ఉండగా...

ఉమ్మడి నల్లగొండ జిల్లాకు రైతులకు సుమారు రూ.77 కోట్ల రుణమాఫీ నిధులు రావాల్సి ఉండగా రూ.56 కోట్లు మాత్రమే వచ్చినట్టు సమాచారం. రూ.21 కోట్లు ప్రభుత్వం నుంచి తక్కువగా రావడంతో మోత్కూరు పాత ఎస్‌బీహెచ్‌తో పాటు ఉమ్మడి జిల్లాలో మరో ఐదారు బ్యాంకులకు రుణమాఫీ నిధులు అందలేదని చెబుతున్నారు.

మోత్కూరులో ఎస్‌బీఐకి అందని రుణమాఫీ నిధులు

మోత్కూరు ఎస్‌బీఐ(పాత ఎస్‌బీహెచ్) బ్రాంచ్‌కి నేటికీ నాలుగో విడత రైతుల రుణమాఫీ నిధులు అందలేదని బ్యాంక్ అధికారులు చెప్పారు. ఈ బ్యాంక్‌లో 4157 మంది రైతులకు సుమారు రూ.6.50 కోట్లు నాలుగో విడత రుణమాఫీ నిధులు అందాల్సి ఉంది. గత మూడు విడతలుగా రుణమాఫీ జరిగిన సందర్భంగా బ్యాంక్‌కు వెళ్లక రుణాలు రెన్యూవల్ చేయించుకోని వారు మరో 1500 మంది రైతులు ఉన్నట్టు తెలిసింది. ఇతర బ్యాంకుల్లో నాలుగో విడత రుణమాఫీ నిధులు జమైరైతులకు రుణమాఫీ జరిగి మూడు మాసాలు గడిచినా మోత్కూరు ఎస్‌బీఐలో రుణమాఫీ నిధులు జమకాక 4157 మంది రైతులు రుణమాఫీ పొందలేకపోయారు. వారికి ఈ ఖరీఫ్ సీజన్‌లో రుణాల రెన్యూవల్ కూడా జరగక పెట్టుబడుల కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అప్పు తెచ్చుకున్నారు. రైతులపై ఇటు వడ్డీ వ్యాపారులు విధించే అధిక వడ్డీ భారం పడుతుండగా, అటు బ్యాంకుల్లోని రుణంపై కూడా వడ్డీ పెరిగిపోతున్నది.

జీరో వడ్డీ పొందలేకపోతున్న రైతులు

బ్యాంకులు రైతులకిచ్చే పంట రుణాలపై 7శాతం వడ్డీ వసూలు చేస్తాయి. అయితే గత కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు సమభావన సంఘాల మహిళలకు, రైతులకు రుణాలు సకాలంలో చెల్లిస్తే జీరో వడ్డీ ప్రకటించి అమలు చేసింది. అదే విధానం ఇప్పుడు టీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనూ కొనసాగుతున్నది. బ్యాంకులు రైతుల నుంచి వసూలు చేస్తున్న ఏడుశాతం వడ్డీలో మూడుశాతం వడ్డీని కేంద్ర ప్రభుత్వం, నాలుగుశాతం వడ్డీని రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులకు చెల్లిస్తూ రైతులకు జీరో వడ్డీ రుణ సౌకర్యం కల్పించాయి. ఇది రైతులు రుణాన్ని సంవత్సరంలోపు చెల్లిస్తేనే వర్తిస్తుంది. ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించడంతో తమ రుణాలు మాఫీ అవుతున్నాయన్న ధీమాతో రైతులు సంవత్సరంలోపు రుణాలు రెన్యూవల్ చేసుకోవడం మానేశారు. ప్రభుత్వం విడతలవారీగా ఇస్తున్న రుణమాఫీకి నిధులు ఆలస్యంగా విడుదల చేయడంతో రైతులు జీరో వడ్డీ పొందలేక తీసుకున్న పంట రుణాలపై వడ్డీ చెల్లించాల్సి వస్తున్నది.

వెంటనే రుణమాఫీ నిధులు అందించాలి

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉమ్మడి జిల్లాలో ఆరేడు బ్యాంకులకు ఇవ్వాల్సిన రూ.21 కోట్ల రుణమాఫీ నిధులు అందజేసి, రైతుల రుణాలు రెన్యూవల్ చేయాలని, ఇప్పటి వరకు రుణాలపై పడిన వడ్డీని ప్రభుత్వమే భరించాలని రైతులు కోరుతున్నారు.

ఒట్టిపోతున్న జీవధారలు

నీరు అడుగంటిన కనగల్ జి.యడవల్లి చెరువు



ఉదయసముద్రంలో 20 రోజులకు సరిపడా నీరు

జి.యడవల్లి, మైలాసముద్రంలో నిల్

అయిటిపాములలో అంతంతమాత్రమే...

పొంచివున్న తాగునీటి ముప్పు

వర్షకాలంలోనూ తప్పని తిప్పలు

నీటి విడుదల కోసం ప్రభుత్వానికి కలెక్టర్ లేఖ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

వేసవి పోయి వర్షకాలం వచ్చింది. ఈ కాలంలోనైనా తాగు నీటి తిప్పలు తప్పుతాయని అంతా భావించారు. కానీ, వర్షకాలం ప్రారంభమై మూడు నెలలైనా సమృద్ధిగా వర్షాలు లేవు. సాగు సంగతి అటుంచితే తాగు నీటి తిప్పలు ఎక్కువయ్యాయి. ఎగువ రాష్ట్రాల నుంచి కృష్ణమ్మ వరద రాకపోవడంతో నాగార్జునసాగర్ ఒట్టిపోతోంది. ప్రస్తుతం సాగర్‌లో 115.78 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది. దీంతో హైదరాబాద్ జంట నగరాలకు, నల్లగొండ, యాదాద్రి-భువనగిరి జిల్లాల్లోని పలు ప్రాంతాలకు నీటి కష్టాలు తప్పేలా లేవు. ఉదయ సముద్రం ప్రాజెక్టులో ప్రస్తుతం 20 రోజులకు సరిపడా నీరు మాత్రమే నిల్వ ఉంది. కొద్ది రోజుల ఒత్తిడి మేరకు సాగర్ నుంచి ఉదయ సముద్రానికి నీటి విడుదల చేశారు. 1.528 నీటి నిల్వల సామర్థ్యమున్న ఉదయ సముద్రంలో ప్రస్తుతం 0.94 టీఎంసీలు నీటి నిల్వ ఉంది. ఈ నీటిని నల్లగొండలోని 40 వార్డులతోపాటు ఈ రెండు జిల్లాల్లోని 650 గ్రామాలకు విడుదల చేయాల్సి ఉంటుంది. అయితే ఉదయసముద్రంలో నిల్వ తగ్గడంతో సరఫరా చేస్తున్న నీరు రంగుమారి బురదమయంగా ఉంటోంది. బురద కారణంగా పానగల్ ఫిల్టర్ బెడ్‌లో నీరు సరిగా శుద్ధి కావడం లేదు. దీంతో మురికి నీరే ప్రజలకు పంపిణీ చేస్తున్నారు.

తాగు నీటి చెరువుల్లో నీరు కరువు


ఉదయ సముద్రానికి కొద్ది రోజుల క్రితం నీటిని విడుదల చేయగా, అవి మరో 20 రోజుల వరకు మాత్రమే సరిపోనున్నాయి. అవి కూడా మురికిగా వస్తున్నాయి. ఏకేబీఆర్ నుంచి నేరుగా ఉదయసముద్రానికే నీరు విడుదల చేశారు. దారిలో ఉన్న మైలాసముద్రం, జి.యడవల్లి రిజర్వాయర్లను విస్మరించారు. దీంతో యడవల్లి ప్రాజెక్టు పరిధిలోని చండూరు, కనగల్, గుర్రంపోడు మండలాల్లోని 75 గ్రామాలకు కృష్ణా జలాలు లేకుండా పోయాయి. మైలాసముద్రంలో కొద్దిగా నీరున్నా అనుముల, నిడమనూరు, కనగల్ మండలాలకు విడుదల చేయలేని పరిస్థితి. మైలా సముద్రంలో ఉన్న కొద్దిపాటి నీరును అడపాదడపా సరఫరా చేస్తున్నారు. ఉదయసముద్రం నుంచి అయిటిపాముల రిజర్వాయర్‌కు నీటి విడుదల లేకపోవడంతో కట్టంగూరు, నకిరేకల్, కేతేపల్లి మండలాల్లోని 40 గ్రామాల ప్రజలకు తాగునీరు సరఫరా కావడం లేదు. ప్రస్తుతం అయిటిపాముల రిజర్వాయర్‌కు మూసీ మురికి నీటితోపాటు ఇటీవల కురిసిన వర్షాలతో పొలాల నుంచి వచ్చిన వరద నీరు చేరింది. ఉన్న ఆ కొద్దిపాటి నీటితో భూగర్భ జలాలకు ఆసరాగా ఉన్నా ఉదయసముద్రం నుంచి నీటి విడుదల లేకపోవడంతో పలు గ్రామాల ప్రజలకు కృష్ణా జలాలు అందేలా లేవు.

జంట నగరాలు, రెండు జిల్లాలకు...

నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు 15 టీఎంసీలు తాగు నీటి కోసం విడుదల చేయాలని భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు కొద్ది రోజుల క్రితం కృష్ణా ట్రిబ్యునల్ బోర్డుకు లేఖ రాశారు. అయితే బోర్డు నేటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఎగువనున్న ఆల్మట్టి, నారాయణపూర్‌లో జలకళ ఉండగా, దిగువన ఉన్న ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు లేకుండా పోయాయి. జూరాలకు ఎగువ నుంచి చుక్క నీరు రాకపోడంతో ఈ ప్రాజెక్టు నీటి విడుదలపై కూడా స్పష్టత లేదు. దీంతో శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టుల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రభుత్వం కోరినట్టు 15 టీఎంసీల నీరు విడుదలైతేనే హైదరాబాద్ జంట నగరాలతోపాటు నల్లగొండ, యాదాద్రి జిల్లాల ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పుతాయి.

● ప్రభుత్వానికి కలెక్టర్ లేఖ

ఉదయ సముద్రంలో నీటి నిల్వలు తగ్గిన విషయంపై ప్రభుత్వానికి కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ లేఖ రాశారు. ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు 20 రోజులకు సరిపోతాయని ఆ లేఖలో పేర్కొన్నారు. 1.528 టీఎంసీల నీటికి 0.94 టీఎంసీల నీరు నిల్వ ఉన్న విషయాన్ని తెలిపారు. నల్లగొండ, యాదాద్రి జిల్లాలోని గ్రామాలతోపాటు పట్టణంలోని 40 వార్డులకు నీటి అవసరం ఉన్నందున త్వరితగతిన ఉదయ సముద్రానికి నీటిని విడుదల చేయాలని కోరారు. కలెక్టర్ లేఖపై ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉదయసముద్రానికి పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు నీరు విడుదల చేస్తే నాలుగైదు నెలల వరకు తాగు నీటి సమస్య ఉండదు.



కలెక్టర్ లేఖ

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 3



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమ బెడిసి కొట్టే అవకాశం ఉంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదుపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు అటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురవుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో అవాంతరాలు ఎదురవుతాయి. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రహస్య సమాచారం అందుకుంటారు.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ డిపాజిట్లు, పొదుపు పథకాల వ్యవహారాలకు అనుకూల సమయం కాదు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకోని చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. సంకల్ప సాధనకు పట్టుదలతో కృషి చేస్తారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రణాళిక లోపించడం వల్ల లక్ష్యాలు సాధించలేకపోతారు. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఉంది. సమావేశాలు, చర్చలు, వ్యూహరచనలకు అనుకూలం. విద్యార్థులకు శుభప్రదం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆస్పత్రులు, బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ఆర్థికంగా నిరుత్సాహకరం. గ్రాట్యుటీ, బీమా, పింఛన్ వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. బాధాకరమైన సమాచారం అందుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఆర్థిక విషయాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నష్టాలు తప్పకపోవచ్చు. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20) : వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. విందుల్లో పరిమితి పాటించాలి. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు. ఆస్పత్రులు సందర్శించాల్సి రావచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆధునిక గురుకులాల ఏర్పాటుకు..

సర్వేల్ స్ఫూర్తి

● విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం
● ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, విద్యుత్ మంత్రి జగదీష్‌రెడ్డి
● సర్వేల్‌లో రూ.18.61 కోట్లతో పలు పనులకు శంకుస్థాపన




భవన నిర్మాణ సముదాయ పనులను ప్రారంభిస్తున్న మంత్రులు, ఎంపీ, సమావేశంలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

సంస్థాన్‌నారాయణపురం: దేశంలో నవోదయ, కేంద్రీయ విద్యాలయాలతోపాటు ఆధునిక గురుకుల పాఠశాలల ఏర్పాటుకు సర్వేల్ గురుకుల విద్యాలయమే స్ఫూర్తిగా నిలుస్తుందని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్‌లోని గురుకుల పాఠశాలలో రూ.18.61కోట్లతో నిర్మించతలపెట్టిన వివిధ భవన సముదాయాల నిర్మాణాలకు, మౌలిక సదుపాయాల కల్పనకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో కడియం మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా సర్వేల్‌లో గురుకుల పాఠశాల ఏర్పాటయ్యిందని గుర్తుచేశారు. మాజీ ప్రధాని, స్వర్గీయ పీవీ నర్సింహారావు ఆలోచనలకు అనుగుణంగా సర్వోదయ నాయకుడు మద్ది నారాయణరెడ్డి దాతృత్వంతో 50ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఈ పాఠశాల ఏర్పాటు చేశారని చెప్పారు. విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. తెలంగాణ ఏర్పాటయ్యాక 520 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు. తెలంగాణలో చదివే ప్రతి విద్యార్థిని పరిపూర్ణంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతోనే సీఎం కేసీఆర్ కేజీ టు పీజీ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఇక్కడ చదివే విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పాఠశాలకు ఎంతో ఘనచరిత్ర ఉందన్నారు. విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న కార్యక్రమాలతో విద్యార్థులు ప్రైవేటు పాఠశాలను వదిలి నేడు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను ప్రభుత్వం అందిస్తుందన్నారు. భువనగిరి ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ దేశంలో రవీంద్రనాథ్ ఠాగూర్ స్థాపించిన శాంతినికేతన్ మాదిరిగా సర్వేల్ గురుకుల పాఠశాలను వినూత్నరీతిలో ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చాలని కోరారు. తల్లి జన్మనిస్తే విద్యాలయం జీవితాన్ని ఇస్తుందని గుర్తుచేశారు. మునుగోడు, తుంగతుర్తి ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, గాదరి కిశోర్ మాట్లాడుతూ పాఠశాలలో సమస్యల పరిష్కారానికి రూ.18కోట్ల పైచిలుకుతో అభివృద్ధి పనులు చేపట్టడం శుభ సూచకమన్నారు. కార్యక్రమంలో గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శి సత్యానారాయణరెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనితా రామచంద్రన్, సూర్యాపేట కలెక్టర్, సర్వేల్ పూర్వ విద్యార్థి సురేంద్ర మోహన్, ఆర్డీవో ఎస్.సూరజ్ కుమార్, జడ్పీటీసీ బొల్ల శివ శంకర్, పెద్దిటి బుచ్చిరెడ్డి, ఎంపీపీ వాంకుడోతు బుజ్జి, తహసీల్దార్ శ్రీనివాస్‌కుమార్, ఎంపీడీవో సరస్వతి, డీసీసీబీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్, సర్పంచ్‌లు మానుపాటి సతీష్‌కుమార్, కుంభం సత్తయ్య, ఏర్పుల అంజమ్మ, మల్లేపల్లి సావిత్రమ్మ, ఎంపీటీసీలు కత్తుల లక్ష్మయ్య, షేక్ షబ్బీర్, పద్మ, విజయలక్ష్మి, సుజాత, ప్రిన్సిపాల్ కేవీఎన్ ఆచార్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం హరితహారంలో భాగంగా మంత్రులు మొక్కలునాటారు. ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి తన ప్రసంగంలో ఓ విద్యార్థిని స్టేజీ మీదికి పిలిచి ప్రతిరోజు గుడ్లు అందిస్తున్నారా, నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.

కళాశాలగా..చౌటుప్పల్ గురుకుల పాఠశాల



సమస్యలను వివరిస్తున్న విద్యార్థిని

చౌటుప్పల్: చౌటుప్పల్ గురుకుల పాఠశాలను వచ్చే విద్యాసంవత్సరం జూనియర్ కళాశాలగా మార్చనున్నట్లు ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి తెలిపారు. మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలను ఆదివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల మొత్తం కలియ తిరిగారు. పాఠశాలలోని వివిధ విభాగాలను పరిశీలించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యల పై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో దెబ్బతిన్న వివిధ భవనాలను తక్షణమే మరమ్మతులు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాధారాణి, చింతల దామోదర్‌రెడ్డి, బొంగు జంగయ్య గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్, ఢిల్లీ మాధవరెడ్డి, ఎండి బాబా షరీఫ్, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఊడుగు శ్రీనివాస్ గౌడ్, చింతల సాయిలు, చిరంజీవి పాల్గొన్నారు.

బీసీ హాస్టళ్లలో విద్యార్థులకు మెనూ పాటించాలి

మోత్కూరు: బీసీ హాస్టళ్లలో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం నర్సింహ డిమాండ్ చేశారు. మోత్కూరు, ఆత్మకూరు(ఎం) మండలకేంద్రంలోని బీసీ హాస్టళ్లను ఆదివారం ఆయన సందర్శించారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. నాయకులు యాసిన్, మధు, సాయి, మల్లేష్ ఆయనవెంట ఉన్నారు.

పర్స్ అప్పగింత

అడ్డగూడూరు: అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామానికి చెందిన రిటైర్డ్ పోస్టుమన్ ఏర్వ ఇన్నారెడ్డి ఈనెల4న మోత్కూరులో డబ్బులు డ్రా చేసుకుని తిరిగి ఇంటికి వెళ్తుండగా పర్సు పోగొట్టుకున్నాడు. అదేరోజు ఓ దినపత్రిక విలేకరికి అడ్డగూడూరు మండల కేంద్రంలో ఆ పర్సు దొరికింది. పర్సులో ఉన్న ఆధార్‌కార్డు ఆధారంగా ధర్మారానికి చెందిన అతన్ని గుర్తించి పర్సు అందజేసి నిజాయితీని చాటుకున్నాడు. పర్సులో రూ.2వేలు, రూ.3 లక్షల చెక్కు, ఏటీఎం ఇతర కార్డులున్నాయి. అయితే పర్సులో ఉన్న మరో రూ.22వేలు పోయినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన పర్సు మంగమ్మగూడెం-అడ్డగూడూరు దారిలోనే పోయినట్లు చెప్పారు. అడ్డగూడూరు ఇన్‌చార్జి ఎస్‌ఐ సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లగా వివరాలు నమోదు చేసుకున్నారు. అడ్డగూడూరు చౌరస్తాలో బిగించిన సీసీ కెమెరాల పుటేజీ పరిశీలించగా ఆ పర్సు ఇద్దరికి ఆపర్సు దొరికినట్లు రికార్డయ్యింది. ఎస్‌ఐ వారిని గుర్తించి స్టేషన్‌కు పిలిపించి వారితో మాట్లాడి పర్సులో నుంచి తీసుకున్న డబ్బులను తిరిగి ఇవ్వాలని కోరడంతో వారు ఆ డబ్బు తిరిగి ఇచ్చేశారు.

ఘనంగా బోనాల పండుగ

మోత్కూరు: మోత్కూరు గ్రామపంచాయతీ పరిధిలోని కొండాపురం గ్రామస్తులు ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు వండి, పసుపు, కుంకుమ, వేపమండలతో అలంకరించి, బోనం కుండలపై దీపాలు వెలిగించుకుని డప్పుచప్పుళ్లతో ప్రదర్శనగా తీసుకెళ్లి ముత్యాలమ్మ గ్రామదేవతకు నైవేద్యం సమర్పించారు. టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

అడ్డగూడూరులో చోరీ

అడ్డగూడూరు: అడ్డగూడూరు మండలం బొడ్డుగూడెం గ్రామంలో చోరీ జరిగిన ఇంటిని ఆదివారం సీసీఎస్ ఐడీ భువనగిరి ఎస్‌ఐ రాజశేఖర్‌రెడ్డి పరిశీలించారు. కేసారపు ప్రతాపరెడ్డి ఇంట్లో శనివారం దొంగలు చోరీకి పాల్పడి 12 తులాల బంగారు నగలు, 18 తులాల వెండి, రూ.8వేలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఆయనవెంట సీసీఎస్ సిబ్బంది ఉన్నారు.

పిచ్చికుక్క దాడిలో.. విద్యార్థికి గాయాలు



గాయాలు చూపుతున్న విద్యార్థి

అడ్డగూడూరు: మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో ఆరో తరగతి విద్యార్థి కన్నెబోయిన గణేష్‌పై ఆదివారం పిచ్చికుక్క దాడిచేసి కరిచింది. అడ్డగూడూరు చికిత్సలో అతనికి చికిత్స చేయించారు. గ్రామంలో కుక్కల బెడద పెరిగిపోయిందని, కోళ్లు, మేకలు, గొర్రెలను కరిచి చంపుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. పిచ్చికుక్కలను నివారించాలని గ్రామస్తులు కోరారు.

మోత్కూరు: ఆలేరు నియోజకవర్గం గుండాల మండలం తుర్కలశాపురం గ్రామంలో ఆదివారం కుక్కల దాడిలో వంగూరి లింగయ్య, వంగూరి పరశురాములకు చెందిన మూడు గొర్రెలు మృతి చెందగా, మరో 15 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. రోజురోజుకు కుక్కల దాడులు పెరిగిపోతున్నాయని, కుక్కలను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 10 కేసులు నమోదు

భువనగిరి రూరల్: మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 10మంది డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఎస్‌ఐ నాగేశ్వర్‌రావు తెలిపారు. ఆదివారం భువనగిరి మండలం రాయిగిరిశివారులో తనిఖీలు నిర్వహించగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న నాలుగు బైకులు, మూడు కార్లు, ఒక డీసీఎం, ఒక ట్రాక్టర్, ఒక టాటా ఏసీ, ఆటో డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో ఎస్‌ఐ లచ్చిరాం నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

రాజీవ్ ఆశయ సాధనకు కృషి చేయాలి



రాజీవ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

మోత్కూరు: రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకోసం కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ అన్నారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ సంస్కరణలతోనే నేడు దేశం ఐటీ, రక్షణ, ఇతరరంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు నాయిని ప్రవీణ్‌కుమార్, ఎంపీటీసీ కుర్మిల్ల ప్రమీల, నాయకులు డాక్టర్ ఎల్.రఘువర్ధన్‌రావు, పి.నర్సింహ, ఎ.పద్మ, ఎ.నర్సింహ, అవిశెట్టి సుధాకర్, మందుల సురేష్, జి.సోమయ్య, గుండు శ్రీను, జహంగీర్, శేఖరాచారి, ఉప్పలయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పలుగు పారతో తపాసుపల్లి సాధిస్తాం : బండ్రు శోభారాణి

రాజాపేట: తపాసుపల్లి నీటిని సాధించేందుకు పలుగు పారతో ఉద్యమాన్ని నిర్వహిస్తామని టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండ్రు శోభారాణి అన్నారు. ఆదివారం రాజాపేట మండలం సోమారం , రఘునాథ్‌పూర్ గ్రామంలో మృతి చెందిన జంగ బాలరాజు, కలకుంట్ల కిష్టయ్య మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. మోత్కుపల్లి సహకారంతో ఆర్థిక సాయాన్ని అందచేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాజాపేట మండలానికి తపాసుపల్లి నీరే శరణ్యమని గొలుసుకట్టు చెర్వులు అధికరంగా ఉన్నాయని కొద్ది పాటి వ్యయంతో నీళ్లు పారించవచ్చని తెలిపారు.

ఆలేరులో పోలీసు పికెట్

ఆలేరు: గో రక్షణలో భాగంగా ఆదివారం ఆలేరు హైస్కూల్ సమీపంలోని జాతీయ రహదారిపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో పికెట్ ఏర్పాటు చేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమంగా గోవులను హైదరాబాద్ గోవధ శాలకు లారీలలో తరలించకుండా ఉండేందుకు తనిఖీల కోసం ఈ పికెటింగ్ ఏర్పాటు చేసినట్టు ఎస్‌ఐ ఎం.నర్సింహులు విలేకరులకు తెలిపారు. ఏఎస్‌ఐతో పాటు ఇద్దరు జవాన్లను పికెటింగ్‌ల వద్ద నియమించినట్టు తెలిపారు. ఈ పికెటింగ్‌ను యాదగిరిగుట్ట సీఐ ఆంజనేయులు ఆదివారం పరిశీలించారు.

గుట్టలో చలో భువనగిరి గోరక్షా గర్జన పోస్టర్ ఆవిష్కరణ

యాదాద్రి రూరల్: యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో ఆగస్టు 23న వైఎస్సార్ గార్డెన్‌లో తలపెట్టిన గోరక్షా గర్జన సభ పోస్టర్‌ను ఆదివారం గుట్టలో హింధూదేవాలయాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కట్టెగొమ్ముల రవిందర్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

ఓపెన్ 10వ తరగతి, ఇంటర్ దరఖాస్తులకు ఆహ్వానం

ఆలేరు: ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సార్వత్రిక పాఠశాల కేంద్రంలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు కేంద్రం కోఆర్డినేటర్ ఎలిజెబెత్ రాణి తెలిపారు. సార్వత్రిక ఇంటర్, 10వ తరగతిలో చేరగోరే వారు సెప్టెంబర్ 4లోపు దరఖాస్తులు అందజేసి ప్రవేశాలు పొందాలని కోరారు.

వయోజనులకు ఎన్ఐవోఎస్ పరీక్షలు

ఆలేరు: మండలంలోని సాక్షరభారత్ కేంద్రాలకు చెందిన వయోజనులకు ఆదివారం ఎన్ఐవోస్ పరీక్షలు నిర్వహించారు. 14 గ్రామ పంచాయతీ పరిధిలో 150మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 90మంది హాజరయ్యారు. ఎంపీడీవో చిలుకూరి శ్రీనివాస్, సాక్షరభారతి జిల్లా సూపరింటెండెంట్ శివకృష్ణ పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ జాన్సీ, వీసీవోలు శారద, సరస్వతి, వనజ, కిష్టయ్య పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీత కబీర్‌కు సన్మానం

ఆలేరు: ఆలేరు సబ్‌ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండి.కబీర్ పంద్రాగస్టు రోజున ఉత్తమ ఉద్యోగ అవార్డు అందుకోవడం పట్ల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆయనను ఆదివారం ఘనంగా సన్మానించి అభినందనలు అందజేశారు. ఉద్యోగ సేవలతో మరిన్ని ఉత్తమ అవార్డులు అందుకోవాలని పలువురు ఆకాంక్షించారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అయిత నాగయ్య, రాజయ్య, బాలరాజు తో పాటు కార్యాలయ సిబ్బంది బాల్‌రెడ్డి, యాదగిరి, సత్తయ్య, కృష్ణ, శ్రీనివాస్ రావు, శోభ పాల్గొన్నారు.

25వేల ఆర్థిక సాయం అందజేత

బొమ్మలరామారం: మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన బండు తిరుమలయ్య ఇటీవలే రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బీద కుటుంబంలో ఉన్న కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆర్థిక స్తోమత లేకపోవడంతో తెలంగాణ రాష్ట్ర పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి రాంచంద్రారెడ్డి 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చికిత్స నిమిత్తం తయన కుటుంబ సభ్యులకు అందజేశారు.

పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలి

ఆత్మకూరు(ఎం): పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ బీసు చందర్ కోరారు. పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆత్మకూరు(ఎం) గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పారిశుధ్య వారోత్సవాలు నిర్వహించారు. గ్రామంలోని మురికి కాల్వల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు చెరుకు శ్రీను, పి.అనంత రెడ్డి, సిబ్బంది కె.కిష్టయ్య, ముత్తయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

త్వరతగతిన భూ సమస్యల పరిష్కారం

మోటకొండూర్: మండల పరిధిలో గ్రామగ్రామాన నిర్వహిస్తున్న రెవెన్యూ రికార్డుల పరిశీలనలో భాగంగా ఆదివారం చందెపల్లి గ్రామంలో ఫౌతీ దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆర్ఐ యాదగిరి మాట్లాడుతూ గ్రామాంలో ఉన్న భూసమస్యల పరిష్కారానికి గ్రామస్తులంతా రెవెన్యూ సిబ్బందికి సహకరించాలని కోరారు. దీనిలో గ్రామ సర్పంచ్ సుదగాని జయరాములు గౌడ్, శ్రీనివాస్, కల్లెం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల ఉత్సవాలు



ఆత్మకూరు మండలంలో బోనాలతో మహిళలు

తుర్కపల్లి: తుర్కపల్లి మండలం వాసాలమర్రి, వెంకటాపూర్, దత్తాయిపల్లి, కొండాపూర్, వీరారెడ్డిపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఆదివారం బోనాల ఉత్సవాలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. వాసాలమర్రి పలుగుల మైసమ్మ ఆలయం వద్ద వాసాలమర్రి గ్రామస్తులతో పాటు మండల పరిసర ప్రజలు బోనాలు తయారు చేసి అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కొండాపూర్, దత్తాయిపల్లి, వెంకటాపూర్, వీరారెడ్డిపల్లి గ్రామాలో బోనాల పండుగ నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొంతిరి శ్రీధర్ రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు భానోతు శత్రు నాయక్ కొండాపూర్ గ్రామంలోని ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. బోనాల ఉత్సవాల్లో వైస్ ఎంపీపీ పలుగుల ఉమారాణి, సర్పంచ్‌లు స్వరూప, ద్యానబోయిన సరిత, ఎంపీటీసీ రఘురాములు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఆలేరు: మండలంలోని ఆలేరు, కొలనుపాక, రాఘవాపురం, గుండ్లగూడెం, కొల్లూరు, టంగుటూరు, మందనపల్లి, శారాజీపేట, తూర్పుగూడెం, మంతపురి, బహదూర్‌పేట, శర్బనాపురం గ్రామాల్లో ఆదివారం మహిళలు గ్రామ దేవతలకు బోనాల పండుగను ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామాల్లోని పోచమ్మ, ముత్యాలమ్మ, బంగారు మైసమ్మ, పెద్దమ్మ, మాతమ్మ గ్రామ దేవతలకు బోనాలు నైవేద్యంగా సమర్పించి అమ్మవార్లకు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో మహిళా ప్రజాప్రతినిధులు కె.అనసూయ, దూసరి విజయ, భారతి, భాగ్యలక్ష్మీ, ప్రమీల, పద్మ, రజని, సందుల చంద్రకళ పాల్గొన్నారు.

యాదాద్రి రూరల్: పట్టణ, మండలంలోని మల్లాపురం, పెద్దకందుకూర్, వంగపల్లి, రామాజీపేట గ్రామాలలో ఆదివారం గ్రామదేవతలైన నల్ల పోచమ్మ, ఎర్ర పోచమ్మ, ఈదమ్మలకు గ్రామస్తులు వేర్వేరుగా బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గడ్డమీది స్వప్న, వంగపల్లి సర్పంచ్ చంద్రగాని నిరోషాజహంగీర్‌గౌడ్, ఎంపీటీసీ కానుగు కవితబాలరాజుగౌడ్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాజాపేట: రాజాపేట మండలం పుట్టగూడెం , జాల, బొందుగుల తదితర గ్రామాల్లో ఆదివారం బోనాల ఊరేగింపు నిర్వహించారు. పసుపు, కుంకుమలతో బోనాలను అలంకరించి డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించారు. పుట్టగూడెంలో గిరిజనులు తమ ఇలవేల్పులైన ముత్యాలమ్మ, దుర్గామాతలకు బోనాలు సమర్పించారు.

బొమ్మలరామారం: మండలంలోని పర్వతాపూర్, నాగినేనిపల్లి గ్రామాల్లో బోనాల జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగినేనిపల్లి గ్రామంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మోటకొండూర్: ఆదివారం మండల పరిధిలోని చాడ, ముత్తిరెడ్డిగూడెం, దురుసుగానిపల్లి గ్రామాల్లో సాంప్రదాయ బద్ధంగా బోనాల పండుగను ఆయా గ్రామాల ప్రజలంతా కలిసి ఘనంగా నిర్వహించారు. బోనాలలో భాగంగా మండల కేంద్రంలో చేనేత కార్మికులు ట్రాక్టర్‌లో మగ్గం నేస్తూ చేసిన ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. యువకులు ముత్యాలు, డప్పు చప్పుళ్లతో గ్రామ దేవతల వద్దకు వెళ్లి తమ మొక్కులు సమర్పించుకున్నారు.

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండలం మొర్రిపాల, పారుపల్లి, సారగండ్లగూడెం గ్రామాల్లో ఆదివారం గ్రామ దేవతలకు మహిళలు ఘనంగా బోనాలు సమర్పించారు. మొర్రిపాలలో మారెమ్మ, సారగండ్లగూడెంలో ముత్యాలమ్మ గ్రామ దేవతలకు భక్తి శ్రద్ధలతో చేసిన బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.



రాజాపేట మండలంలో...

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

రాజాపేట: రాజాపేట మండలం రఘునాథ్‌పూర్, రాజాపేట గ్రామంలో ఆదివారం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 73వ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ , యూత్ కాంగ్రెస్ నాయకులు నెమిల మహేందర్ గౌడ్, సట్టు తిరుమలేశ్, ఎడ్ల బాలలక్ష్మీ, బాలరాజు, యాదేశ్, పెంటయ్య, సతీష్, పాండు, బాలయ్య పాల్గొన్నారు.

తుర్కపల్లి: భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 73వ జయంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భానోతు బిచ్యా నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ధనావత్ శంకర్‌నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డమీది సత్యనారాయణ, ఎంపీటీసీలు వైరాజయ్య, గుగులోతు బద్దూనాయక్, ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎరుకల వెంకటేశ్‌గౌడ్, నాయకులు ఎలుగల రాజయ్య, సతీష్, లక్ష్మణ్, దయానంద్ చారీ, నాగరాజు, కపురా నాయక్, రమేశ్ పాల్గొన్నారు.

మోటకొండూర్: దివంగత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 73వ జయంతి వేడుకలను మండల పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్ ఆయన



రాజాపేట మండలంలో రాజీవ్‌గాంధీకి నివాళులర్పిస్తున్న కార్యకర్తలు

చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చమట్ల మదార్‌గౌడ్, ఆత్మకూర్ జడ్పీటీసి గంగపురం మల్లేశ్, జిల్లా ఎండిసి అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, జిల్లా కార్యదర్శి భూమండ శ్రీనివాస్, అంబాటి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల ప్రసిడెంట్ నవీన్‌రెడ్డి, వార్డు సభ్యులు మల్లేశ్, ఎల్లారెడ్డి, రాములు, జహంగీర్, నాగచందర్, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ ఆశయాల కోసం కృషి చేయాలని కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి యాస లక్ష్మారెడ్డి కోరారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జి.మల్లేశం, సింగిల్‌విండో చైర్మన్ జె.శేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎం.సిద్ధులు, కాంగ్రెస్ మండల కార్యదర్శి కె.అనంతరెడ్డి, ఎంపీటీసీ డి.నర్సింహాచారి, గ్రామశాఖ అధ్యక్షుడు జె.నగేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కె.హన్మంతు, లోడి శ్రీనివాస్, వై.మహేష్ పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

తుర్కపల్లి

తుర్కపల్లి వైష్ణవి ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్‌లో గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు. కొత్తగా గ్యాస్‌కనెక్షన్లకు సెల్ నంబర్లు: 9912305419, 9550195232

కూరగాయల ధరలు

కిలో ధర

దోసకాయ16, సొరకాయ10, టమాట50, చిక్కుడు40, క్యాప్సికం40, మిర్చి(సన్న)30, మిర్చి(దొడ్డు)40, క్యారెట్54, క్యాబేజీ16, బెండ24, దొండ16, చామగడ్డ32, బీర30, కాకర30, ఆలుగడ్డ18, వంకాయ36, బీట్‌రూట్32, గోకర32, బీన్స్56, ఉల్లిగడ్డలు తెల్లవి-32, ఎర్రవి-28.

(ఆలేరు)

సినిమాలు

యాదగిరిగుట్ట

లక్ష్మి - నక్షత్రం

అమ్మనబోలు గ్రామంలో పారిశుధ్య వారోత్సవం

మోటకొండూర్: మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో పారిశుధ్య వారోత్సవాలను ఆదివారం గ్రామ సర్పంచ్ శీల స్వరూప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో వీధుల్లో రోడ్డు పక్కన ఉన్న చెత్తను చెట్లను శుభ్రం చేశారు. మన చుట్టూ ఉన్న ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాధులూ దరిచేరవని అన్నారు. తాగే నీటిని సైతం మరగబెట్టి, చల్లారిన తర్వాత వడపోసుకుని తాగాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ క్యాసగల్ల కిష్టయ్య, పంచాయతీ కార్యదర్శి గణేష్, ఇతర గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో శివపార్వతుల కల్యాణం



తాళిబొట్టు చూపుతున్న అర్చకుడు

భువనగిరి టౌన్: మాస శివరాత్రిని పురస్కరించుకొని స్థానిక శ్రీ పచ్చల కట్ట సోమేశ్వరాలయంలో ఆదివారం భక్తి శ్రద్ధలతో శివ పార్వతుల కల్యాణోత్సవం నిర్వహించారు. భజనలు చేసి భక్తి గీతాలు అలపించారు. అన్నదానం జరిపారు. పట్టణ సీఐ ఎం శంకర్‌గౌడ్ కల్యాణోత్సవంలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇరుకుల రామకృష్ణ, పూజారి నాగ రాజు శర్మ పాల్గొన్నారు.

రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి

బీబీనగర్: రాజ్యాధికారం కోసం బీసీలు, ఎస్సీ, ఎస్టీలు ఉద్య మించాలని అభివృద్ధి భారత పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వేముల కృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం బీబీనగర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ 80శాతం ఉన్న బీసీలు ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలు రాజ్యాధికారా నికి నోచుకోక అనేక విధాలుగా నష్టపోతున్నారన్నారు. బీసీలు వెనుకబడిన వర్గాల ప్రజలు రాజ్యాధికారం కోసం ఐక్యంగా ఉద్య మించాల్సిన అవసరం ఉందని ఇందుకోసమే భారత అభివృద్ధి పార్టీ ఆవిర్భవించి రాజ్యాధికారం కోసం ఉద్యమిస్తుందన్నారు. సమావేశంలో నాయకులు బోళ్ల నర్సింగ్ రావు, బోళ్లమాల గీత, శ్రీనివాస్, బాలరాజు, మల్లేశ్, విఘ్నేశ్, అనిల్, భాను పాల్గొన్నారు.

రూ.4.75 కోట్లతో అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే పైళ్ల కృషితో మంజూరు
- త్వరలో పనుల ప్రారంభం...



గతుకుల రోడ్డు

భువనగిరి టౌన్: జిల్లా కేంద్రం భువనగిరి మునిసి పలిటీలో పేరుకు పోయిన అంతర్గత సమస్యలకు పరి ష్కారం లభించింది. పట్టణాభివృద్ధి కోసం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చేసిన కృషి మేరకు రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి ఇటీవలే రూపాయలు 4.75కోట్లు మంజూరు చేశారు. ఆ నిధులతో చేపట్టనున్న పనుల ప్రతిపాదన లకు కలెక్టర్ అధ్యక్షతన గల కమిటీ ఆమోదం తెలిపిం ది. ఈ మేరకు చేపట్టనున్న ఆభివృద్ధి పనులకు సాంకే తిక అనుమతుల కోసం సదరు ఉన్నతాధికారులకు ము నిసిపల్ అధికారులు నివేదించనున్నారు. సాంకేతిక అనుమతులు రాగానే సుమారు రెండు నెలల వ్యవధిలో పనులు చేపడతామని అధికారులు పేర్కొంటున్నారు. రూపాయలు 4.75 కోట్ల నుంచి సీసీ రోడ్ల నిర్మాణానికి రూపాయలు 3 కోట్లు, ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న మునిసిపల్ కార్యాలయ శాశ్వత భవన పనులకు రూపా యలు 75 లక్షలు, మురికి కాల్వల నిర్మాణానికి రూ.50ల క్షలు, పార్కుల అభివృద్ధికి రూ.50లక్షలు కేటాయించారు. పట్టణంలోని అన్ని వార్డుల అభివృద్ధే లక్ష్యంగా నిధులు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. ప్రతిపాధిత పనులు పూర్తయితే పట్టణంలో మౌలిక వసుతుల లేమి తీరనుంది.



అభివృద్ధికి నోచుకోనున్న పార్కు

ఘనంగా బోనాల వేడుకలు

భువనగిరి టౌన్: భువనగిరి పట్టణంలోని అర్బన్‌కా లనీలో ఆదివారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వ హించారు. మహిళలు బోనాల ఊరేగింపుతో వెళ్లి పోచ మ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఒడి బియ్యం నింపి మొక్కుల చెల్లించుకున్నారు. అట్టహాసంగా సాగిన బోనాల ఊరేగింపుకు స్థానిక నేతలు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, యువ తెలంగాణ రాష్ట్ర అధ్య క్షుడు జిట్టా బాలకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు పోలిశెట్టి అనిల్‌కు మార్, గోమారి సుధాకర్ రెడ్డి, ఏవీ కిరణ్ కుమార్ తది తరులు వేడుకల్లో పాల్గొన్నారు.

భువనగిరి రూరల్: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని యువ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని హన్మాపురం, పట్టణంలోని అర్బన్‌కాలనీలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు తాడూరి కృష్ణ, కుశంగుల రాజు, జె కమలాకర్, పాండు, దాసరి శ్రీని వాస్ పాల్గొన్నారు. అదే విధంగా హన్మాపురం బోనాల ఉత్సవాల్లో ఎంపీపీ తోటకూరి వెంకటేశ్ యాదవ్, సర్పంచ్ హన్మగంటి వెంకటేశ్, నాయకులు గోమారి ఎల్లారెడ్డి, దయ్యాల నర్సింహ, దేవేందర్, ఎర్రబోయిన రమేశ్, మూడ్గుల ఉపేందర్ పాల్గొన్నారు.

బీబీనగర్: బోనాల వేడుకలు తెలంగాణ సంస్కృ తిలో భాగమని యువ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జిట్టా బాలకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని భట్టు గూడెం, బ్రాహ్మణపల్లి, చిన్నరావుల పల్లి తదితర గ్రామాలలో జరిగిన బోనాల వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై గ్రామ దేవతలకు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.ఈసందర్భంగా జిట్టా మాట్లా డారు. కార్యక్రమంలో యువ తెలంగాణ నాయకులు సోమారం శంకర్, మద్దూరి జంగయ్య, కొలను సుధాకర్ రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, తాడూరి కృష్ణ, సామల ప్రవీణ్ రెడ్డి, మధు, శ్రీనివాస్‌రెడ్డి, సందీప్ రెడ్డి, శేఖర్, బాలరాజు, దయాకర్ పాల్గొన్నారు.



హన్మాపురం గ్రామంలో బోనాల ఉత్సవంలో పాల్గొన్న జిట్టా బాలకృష్ణారెడ్డి

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డి

భువనగిరి టౌన్: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ పాలన లోనే దేశంలో ఆధునిక సాంకేతిక విప్లవానికి నాంది పడిందని ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం భువ నగిరి ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన రాజీవ్‌గాంధీ జయం తి వేడుకల్లో ఆయన మాట్లాడారు. నేడు దేశ ప్రజలందరూ పొందుతున్న సాంకేతిక సేవలన్నీ రాజీవ్ గాంధీ ముందు చూ పు ఫలితమేనన్నారు. దేశానికి గాంధీ కుటుంబం ఎనలేని సేవలు చేసిందన్నారు. ఒకే కుటుంబానికి చెందిన ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ హత్యకు గురైనా ఆ కుటుంబం నేటికి దేశ సేవ భాధ్యతలనుంచి తప్పుకో లేదన్నారు. త్వరలో భువనగిరిలో రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తా నన్నారు. ముందుగా రాజీవ్ చిత్రపటం ముందు నివాళులు అర్పించారు. కేక్‌ను కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఆసు పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. అలాగే ఎమ్మెల్సీ రాజగో పాల్‌రెడ్డి, లక్ష్మీ వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కార్యకర్తలు వారిద్దరిచే కేక్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మునిసిపల్ మాజీ చైర్మన్ బర్రె జహం గీర్, పిసిసి మాజీ కార్యదర్శి తంగెళ్ళపల్లి రవికుమార్, కౌన్సిలర్ యాట భారతమ్మనాగరాజు, బొబ్బిలి వెంకటమ్మ, ఈరపాక నర్సింహ్మా, భువనగిరి వెంకటరమణ, పిట్టల బాలరాజు, తాడెం రాజశేఖర్, గుర్రాల శ్రీనివాస్, బర్రె నరేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుక లను నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. కేక్‌ను కట్ చేసి దేశానికి ఆయన చేసిన సేవలను కోనియాడారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి బెండ శ్రీకాంత్, ఎడమ బాలకృష్ణ, ఎండి షరీఫ్, కొల్లోజు సతీష్, గాజుల కుమార్, చిక్కుల వెంకటే శ్ తదితరులు పాల్గొన్నారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో జరి గిన జయంతిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కూర లక్ష్మయ్య, మునిసిపల్ మాజీ వైస్‌చైర్మన్ కొల్పుల కమలాకర్, పంగరెక్కల స్వామి, 12వ వార్డులో నిర్వహించిన జయంతి వేడుకల్లో పార్టీ నాయకులు భూతం వెంకటయ్య, కుర్మ సుధాకర్ పాల్గొన్నారు.



భువనగిరి ఏరియా ఆస్పత్రిలో మొక్కను నాటుతున్న ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డి దంపతులు



రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరి రూరల్: భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట పెద్దస్వామి, ప్రధాన కార్యదర్శి రావుల నందు, నాయకులు సాబాన్‌కార్ వెంకటేశ్ పాల్గొన్నారు.

బీబీనగర్: బీబీనగర్ మండలంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని కొండమడుగు గ్రా మంలో గల రాజీవ్‌గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పొట్టోళ్ల శ్యాంగౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

గ్యాస్ సమాచారం

సరఫరా తేదీ : 21-8-2017

గ్యాస్ కంపెనీ బుకింగ్ తేదీ

ఇండేన్ ఆగస్టు16 బుక్ చేసుకున్న వారికి సరఫరా.. ఆన్‌లైన్ బుకింగ్ 9848824365, 08685-245553.

కూరగాయల ధరలు

దోసకాయ కిలోకు 20, సొరకాయ14, టమాట48, చిక్కుడు36, క్యాప్సికం42, గోకర కాయ24, మిర్చి (లావు)28, మిర్చి (సన్న)28, క్యారెట్50, క్యాబేజీ15, బిన్నీస్32, బెండకాయ20, దొండకాయ22, పొట్ల కాయ16, చామగడ్డ28, కాకరకాయ20, బీర కాయ14, ఆలుగడ్డ16, ఉల్లిగడ్డ35, కీర18, ఉల్లిపొరక14, వంకాయ18.

(భువనగిరి రూరల్)

సినిమాలు

భువనగిరి

ఓంకార్- నక్షత్రం
వసుంధర- ఫిదా
భద్రాద్రి - దర్శకుడు
కేజేఆర్- గౌతమ్‌నంద

గేటు ఇక్కట్లు..ఇంకెన్నాళ్లు?


రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ జాం దృశ్యం

బీబీనగర్: బీబీనగర్‌లోని ఆర్వోబీ నిర్మాణం పనులు చూస్తుంటే నత్తకు నడక నేర్పుతున్నట్లుగా ఉంది. బ్రిడ్జి నిర్మాణం చేపట్టి మూడేళ్లు కావస్తున్నా నేటికీ పనులు పూర్తికాలేదు. ఆర్వోబీ నిర్మాణానికి పెట్టిన గడువు 2017 ముగిసినప్పటికీ ఇంకా అసంపూర్తిగా కనిపిస్తోంది. దీంతో ఇప్పట్లో ప్రజలకు గేటు తిప్పలు తప్పేట్లు కనిపించడం లేదు. పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో రోడ్డు మార్గంలో ఉన్న రైల్వే గేటు కారణంగా మూడు దశాబ్దాలుగా మండల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యా యత్నాలు, పాము కాటు లాంటి సంఘటనలు సంభవించిన అత్యవసర సమయాలల్లో రైల్వే గేటు పడి అరగంట వరకు నిరీక్షించాల్సి రావడంతో అనేక మంది సరైన సమయాలల్లో ఆసుపత్రికి వెళ్లలేక ఇక్కడే ప్రాణాలు పోగుట్టుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. ఈ క్రమంలో రైల్వేగేటు మార్గంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని ప్రజల నుంచి డిమాండ్ పెరిగింది. అనేకమార్లు ప్రజల నుంచి ఆందోళనలు, ధర్నాలతో నిరసన తెలిపిన సందర్భాలు ఉన్నాయి. ప్రజల పోరాటాలతో దిగి వచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు గేటు తప్పించేందుకు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులు ఇచ్చి రూ.17.20 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఇందులో రైల్వేశాఖ వాటా రూ.5.40 కోట్లు కాగా ఆర్ అండ్‌బి వాటా రూ.12.85 కోట్లు.

త్వరితగతిన ఆర్వోబీని ప్రారంభించాలి



ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. ఇప్పటికే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనులు ప్రా రంభించి రెండేండ్లు గడుస్తున్నా నేటికి పూర్తికాక ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి.

-చింతల లక్ష్మీనారాయణ, యువ తెలంగాణ మండల కన్వీనర్

పనులు ప్రారంభించి రెండేళ్లు..

బీబీనగర్ రైల్వేగేటు మార్గంలో ఆర్వోబీ నిర్మాణం పనులు ప్రారంభించి రెండేండ్లు గడుస్తున్నాయి. 600 మీటర్ల పొడువు, 12 మీటర్ల వెడల్పు 19 ఫిల్లర్లతో నిర్మించతలపెట్టిన ఆర్వోబీ నిర్మాణ పనులు 2014 డిసెంబర్ నెలలో ప్రారంభించారు. గడువు కూడా డిసెంబర్ 2016 డిసెంబర్‌తో ముగిసిపోయింది. అయినప్పటికీ నేటికి పనులు పూర్తి కాకపోగా చాలా వరకు పనులు మిగిలేఉన్నాయి. పిల్లర్లపై స్లాబ్‌లు పోసి వదిలేశారు. అంబేద్కర్ చౌరస్తా వైపు గేటు దిగువ వైపు నిర్మాణాలు అసంపూర్తిగా మిగిలిపోయాయి. దీంతో ఇప్పట్లో బ్రిడ్జి వినియోగంలో వచ్చే అవకాశాలు కన్పించకపోవడంతో అధికారులు మండిపడుతున్నారు. గుత్తేదారుతో వేగంగా పనులు చేయించడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు వస్తున్నారు.

రైల్వేశాఖ పనులు పూర్తి....

ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా రైల్వేశాఖకు సంబంధించి ట్రాక్‌పై వంతెన నిర్మాణ పనులు పూర్తి చేసి ఇప్పటికే 8 నెలలు గడుస్తోంది. ఆర్‌అండ్‌బి శాఖ సంబంధించి పనులు మొదలు పెట్టిన ఏడాది తర్వాత రైల్వే ట్రాక్‌పై పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ నాలుగు నెలల్లోనే వంతెన నిర్మాణం పూర్తి చేసి వెళ్లిపోగా ఆర్‌అండ్‌బి పనులు పూర్తికాని కారణంగానే ప్రజలకు వినియోగం ఆలస్యమవుతోంది. దీంతో ప్రజలకు రైల్వే గేటు తిప్పలు తప్పడం లేదు. ప్రతి 8 నిమిషాలకు ఒకసారి గేటు పడడం, గేటు పడిన ప్రతిసారి 15 నుంచి 20 నిమిషాలు వేచి చూడాల్సి వస్తుండడంతో వందల మీటర్ల పొడువున వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు ఇబ్బందలు ఎదుర్కొంటున్నారు.


అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి కట్టడం

28లోగా హిందీ పరీక్ష ఫీజు చెల్లించాలి

నల్లగొండ కల్చరల్: హిందీ ప్రచా ర సభ హైదరాబాద్ వారు సెప్టెంబర్‌లో నిర్వహించే హిందీ విశారద, భూషణ్, విద్వాన్ పరీక్ష ఫీజు ఈ నెల 28వ తేదీలోగా చెల్లించాలని పరీక్షల నిర్వాహకుడు ఎండి యూసుఫుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 9848071995 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఉద్యోగాలు ఇప్పిస్తానని.. బంగారంతో ఉడాయింపు

ఆలేరు: స్థానిక హాస్టళ్లలో వాచ్‌మెన్, కుక్కర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి బార్యాభర్తల నుంచి నగదుతో పాటు బంగారం నగలు తీసుకుని ఉడాయించాడో అగంతకుడు. పట్టణంలోని బీసీ కాలనీలో నివాసం ఉంటున్న ఎండి.గఫూర్ ఇంటికి తెలిసిన వ్యక్తిలా వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి అతడి తల్లిని చిన్నమ్మ అని పిలిచి ఎవరు లేరా అని అడిగాడు. ఎందు కోసమని ఆమె అడుగగా హాస్టళ్లలో వాచ్‌మెన్, కుక్ ఉద్యోగాలు ఉన్నాయని, మీ కొడుకు కోడల్ని పెట్టిస్తామని చెప్పారు. దీంతో నమ్మిన తల్లి బయటకు వెళ్లిన కొడుకు , కోడల్ని పిలిపించింది. ఉద్యోగాల విషయాన్ని వారికి ఆ వ్యక్తి వివరించారు. ఉద్యోగాలు చేసేందుకు సరే అన్నారు. డ్రెస్సులు, ఇతర వాటి కొనుగోళ్లకు రూ.5వేలు ఇవ్వాలని అడిగాడు. తమవద్ద అంతా లేదు అని చెప్పగా ఎంత ఉంటే అంత ఇవ్వాలని కోరాడు. ఇంట్లో ఉన్న కొంత డబ్బు చేతిలో పెట్టారు.

ఇవి సరిపడవు పూర్తి డబ్బులు కావాలని అడగడంతో చెవి కమ్మలు కుదపెట్టి తెస్తామని చెప్పారు. దాంతో వారిని సమీపంలోని ఓ హాస్టల్ వద్దకు తీసుకెళ్లి మీరు ఇక్కడ కూర్చొండి ఆ చెవి కమ్మలు కుద పెట్టి తానే డబ్బులు తెస్తానని తీసుకుని వెళ్లాడు. సాయంత్రం వరకు ఆ వ్యక్తి తిరిగి రాకపోవడంతో మోసానికి గురయ్యామని తెలుసుకున్న భార్యాభర్తలు స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరుకుని జరిగిన సంఘటనను ఎస్ఐకి వివరించారు. దాంతో ఎస్ఐ ఎం.నర్సింహులు అగంతకుడి ఆచూకీ తెలుసుకోవడానికి పట్టణంలోని సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలిస్తున్నట్టు తెలిపారు.

2019లో బీజేపీదే విజయం

బొమ్మలరామారం: తెలంగాణ రాష్ట్రంలో 2019 ఎన్నికల్లో బీజేపీ పార్టీ భారీ మెజారిటీతో అధికారంలోకి వస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని నాగినేనిపల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేటీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యాడన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామ స్థాయిలో ప్రతీ ఒక్కరికి తెలిసే విధంగా బీజేపీ కార్యకర్తలు విస్రృతంగా ప్రచారం నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటింటికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని అయన తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చేంత వరకు ప్రజల పక్షాన ఉంటూ ప్రభుత్వంపై పోరాడతామన్నారు. నరేంద్రమోడీ అమిత్‌షా సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం కాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు సుభాష్‌రెడ్డి, బీజేపీ మండల పార్టీ ప్రదాక కార్యదర్శి ఫక్కీరు రాజేందర్‌రెడ్డి, నాయకులు రవిశంకర్, మధు, రాంరెడ్డి, బాలకృష్ణ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌రావు

'రీడిజైన్ పేరుతో ప్రజలను జల సమాధి చేయొద్దు'


నాయకులకు తమ గోడు వివరిస్తున్న మహిళ

భువనగిరి రూరల్: ప్రాజెక్టుల రీ డిజైన్ పేరుతో ప్రజలను జలసమాధి చేయడం సీఎం కేసీఆర్‌కు తగదని యువ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బీయన్ తిమ్మాపురం గ్రామంలో నిర్వహించిన ముంపు గ్రామ నిర్వాసితుల గ్రామ సభలో ఆయన సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్‌తో కలిసి ప్రసంగించారు.0.8టీఎంసీ సామర్థ్యం గల బస్వాపురం ప్రాజెక్టును రీ డిజైన్ పేరుతో 11.39 టీఎంసీలుగా పెంచుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదని ప్రజల భాగోగుల కోసం పని చేయాల్సిన ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం ఎంత వరకు సమంజసమని అన్నారు. 2013 భూ సేకరణ చట్టానికి తూట్లు పొడిచి దొడ్డిదారిన తెచ్చిన 2017 భూ సేకరణ చట్టం అమలు చేసి నిర్వాసితులకు నష్టం చేకూరిస్తే సహించేది లేదన్నారు. ముంపునకు గురయ్యే గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టకుండా ముంపునకు సంబంధం లేని రాయిగిరి గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం సరికాదన్నారు. ప్రజాభిప్రాయ సేకరణను నిర్వాసితులతో కలిసి అడ్డుకుంటామని హెచ్చరించారు. నిర్వాసితులకు పునరావాసం కల్పించేందుకు స్పష్టమైన హామీ ఇచ్చిన తర్వాతే ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు భరోసా కల్పించడంలో స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణానికి సీపీఎం పార్టీ వ్యతిరేకం కాదని, ప్రాజెక్టులు రైతుల ప్రజల సంక్షేమం కోసం నిర్మించాలని అన్నారు. కార్పొరేట్ సంపన్నుల వర్గాలు, టీఆర్ఎస్ నాయకుల కమీషన్ల కోసమే ప్రాజెక్టులను రీ డిజైన్ చేసిందని ఆరోపించారు. రైతులకు, ప్రజలకు అన్యాయం జరగకుండా ప్రాజెక్టులు చేపట్టాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం మొండి వైఖరి , నియంత్రుత్వ పోకడలు మాని ప్రజాభీష్టం మేరకు పాత డిజైన్ ప్రకారమే ప్రాజెక్టులు నిర్మించాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణను వాయిదా వేయాలని అధికారులను కోరారు. తమ గ్రామాన్ని ముంచొద్దని పాత పద్దతి ద్వారానే ప్రాజెక్టు నిర్మించాలని గ్రామస్థులు ముక్తకంఠంతో వేడుకున్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు కొండమడుగు నర్సింహ, మంగ నర్సింహ, మాటూరి బాలరాజు, దాసరి పాండు, దయ్యాల నర్సింహ, కల్లూరి మల్లేశం, సిర్పంగి స్వామి, ఉడుత విష్ణు, చోక్లా తండా సర్పంచ్ రాజారాం.మాజీ సర్పంచ్ రావుల అనురాధ నందు, యువ తెలంగాణ నాయకులు తాడూరి కృష్ణ, జక్కుల కమలాకర్, రత్నపురం శ్రీను, మధు, జిన్న నర్సింహ, కస్తూరి పాండు, దర్గాయి గణేశ్, నిర్వాసితులు పాల్గొన్నారు.

మినీ లోకం



దరఖాస్తులకు ఆహ్వానం

ఆలేరు: దీనదయాల్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన పథకంలో ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు మంజూరు పొందేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ట్రాన్స్‌కో మండల ఏఈ అనిల్‌కుమార్ తెలిపారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలు ఈ పథకంలో ఇంటికి విద్యుత్ కనెక్షన్ పొందడానికి అర్హులని తెలిపారు. రూ. 125 బ్యాంకులో చెల్లించి డిడిలు తీయాలని వాటిని కార్యాలయంలో అందచేయాలని కోరారు. మీటర్‌తో పాటు సర్వీస్ వైరు, మీటర్ బోర్డు, ఎంబిస్వీచ్, ఎల్ఈడీ బల్బు ఉచితంగా అందచేస్తామని తెలిపారు.

29న టీ మాస్ జిల్లా సదస్సు

ఆలేరు: ఈనెల 29న భువనగిరిలోని ఏఆర్ గార్డెన్‌లో జరిగే తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్య వేదిక (టీ మాస్) జిల్లా స్థాయి సదస్సుకు అన్ని ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరై జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ నర్సింహులు కోరారు. ఆదివారం స్థానిక టీఎన్జీవో భవన్‌లో జరిగిన ఐక్యవేదిక రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సదస్సుకు ప్రజా సంఘాలరాష్ట్ర నాయకులు గద్దర్, విమలక్క, తమ్మినేని తదితరలు హాజరవుతున్నారని తెలిపారు. సమావేశంలో ఎంఎస్ ఆర్ ఏసీ జిల్లా అధ్యక్షుడు ఎక్బాల్, మైనార్టీ సెల్ నాయకులు ఎండి.సలీం, కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటస్వామి, తెలంగాణ భాషోద్యమ సమితి నాయకులు చింతకింది కృష్ణ, ప్రజా సంఘాల నాయకులు జూకంటి పౌల్, దూసరి సత్తయ్య, గణేశ్, బుగ్గ నవీన్, పద్మారావు, రాజేశ్, శ్రీనివాస్, మొరిగాడి రమేశ్ పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా మహిళా జట్టుకు కాంస్యం


కాంస్య పతకం సాధించిన జట్టుతో పీఈటీలు

భువనగిరి రూరల్: రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించిన 51వ తెలంగాణ రాష్ట్రస్థాయి ఖోఖో చాంపియన్ షిప్ పోటీల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళా జట్టు 3వ స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించినట్టు జిల్లా ఖోఖో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పుల్లెంల వెంకట్‌నారాయణ గౌడ్, నాతి కృష్ణమూర్తి తెలిపారు. ఈనెల 17 నుంచి 20 వరకు పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా క్రీడాకారులను వారు అభినందించారు.

ఆబ్కారీ ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

చౌటుప్పల్ టౌన్ : చౌటుప్పల్ రెవిన్యూ డివిజన్ కేంద్రంలో ఆబ్కారీ ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త తాళ్ల యాదగిరిగౌడ్ కోరారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎక్స్‌గ్రేషియా, పింఛన్లు, గుర్తింపు కార్డుల కోసం చౌటుప్పల్, నారాయణపురం మండలాలకు చెందిన గీతకార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చౌటుప్పల్‌లో ఎస్‌టీవో కార్యాలయం ఉన్నప్పటికి ఆబ్కారీ కార్యాలయం కోసం రామన్నపేటకు వెళ్లవలసి వస్తుందని, ఈ మండలాల గీతకార్మికులు ఇబ్బందులు పడవలసి వస్తుందని ఆయన వివరించారు.

ప్రణాళికాబద్ధంగా నియోజకవర్గ అభివృద్ధి కృషి

● ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

వలిగొండ: ప్రణాళికాబద్ధంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిలు స్పష్టంచేశారు. ఆదివారం మండలంలోని టేకుల సోమారం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బస్వాపురం ముంపు గ్రామప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆ ప్రాజెక్టు ద్వారా వచ్చే శుద్ధమైన నీటితో గ్రామచెరువును నింపుతామన్నారు. ఉద్యోగ అవకాశాల కల్పనకు ఇంజనీరింగ్ చదివిన నిరుద్యోగులకు రామానంద తీర్థ యూనివర్సిటీలో శిక్షణ ఇప్పించుటకు జిల్లా అధికారులకు సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. 45రోజుల్లోనే బునాదిగాని కాలువ నుంచి టేకుల సోమారం గ్రామ చెరువు వరకు కాలువ



టేకుల సోమారంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

తవ్వకంలో సర్పంచ్ పట్టుదలను కొనియాడారు. అతి తక్కువ సమయంలో నియోజకవర్గంలోనే నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మించి స్ఫూర్తిగా నిలిచారని సర్పంచ్ మమతను అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీరాముల నాగరాజు, జడ్పీటీసీ మొగుళ్ల శ్రీనివాస్, సర్పంచ్ పనుమటి మమత, ఎంపీటీసీ బద్దం భాగ్యమ్మ, ఆత్మచైర్మన్ గంగదారి రాములు, మత్స్యగిరి దేవస్థాన కమిటీ చైర్మన్ తుమ్మల వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు సురకంటి వెంకట్‌రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, పీఆర్ ఏఈ ఇంద్రసేనారెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బద్దం భాస్కర్‌రెడ్డి, రేకల రామదాసు, మల్లారెడ్డి, జహంగీర్, పల్లె పాండు, సత్యనారాయణరెడ్డి, బొల్లు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రూ.2లక్షల చెక్కు అందజేత... టేకుల సోమారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు, టీఆర్ఎస్ పార్టీ కార్యకర్త దంతూరి దాసు తాటిచెట్టుపై నుంచి పడి ప్రమాదవశాత్తు మృతిచెందాడు. మృతుడి భార్య పద్మమ్మకు రూ. 2 లక్షల చెక్కును ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిలు అందజేశారు.

ప్రతిఒక్కరు విధిగా మొక్కలు నాటాలి

చౌటుప్పల్ టౌన్: పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆనగంటి వెంకటేశం కోరారు. మండల కేంద్రంలోని రంగారెడ్డి కాలనీలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోశిక సుమతి, వార్డు సభ్యులు గోశిక కరుణాకర్, ఖయ్యాం, నరేష్, మహేష్, కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఏకాదశ రుద్రాభిషేకం

చౌటుప్పల్ టౌన్: చౌటుప్పల్ మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రావణ మాస అభిషేకంలో భాగంగా ఆదివారం వైదిక హరిహర సంఘం ఆధ్వర్యంలో మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ది సుధాకరశర్మ, కృష్ణమూర్తిశర్మ, రఘుపతి శర్మ, శ్రీనివాసశర్మ, పెద్ది కిషోరశర్మ తదితరులు పాల్గొన్నారు.

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వైద్యశిబిరం

చౌటుప్పల్ టౌన్ : మండల కేంద్రంలోని చందన స్కూల్‌లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సంబంధిత వైద్యులు, పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌గ్రేషియా మాటలకే పరిమితం

వలిగొండ: గొర్రెల కాపర్లకు రాష్ట్రప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని చేసిన ప్రకటన మాటలకే పరిమితమైందని గొర్రెల కాపర్ల సంఘం జిల్లా డైరెక్టర్ దేశబోయిన సూర్యనారాయణ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 50సంవత్సరాలు నిండిన ప్రతి గొర్రెల కాపరికి పెన్షన్ అందివ్వాలని కోరారు. కార్యక్రమంలో నర్సింహ, ఈతాప రాములు, శ్రీశైలం, బీరప్ప, నర్సింహ, రాములు, అంజయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

ఘనంగా గ్రామ దేవతల బోనాల పండుగ

వలిగొండ: మండలంలోని గోకారం, సంగెం, నాగారం, ఎదుల్లగూడెం, నెమలికాలువ, రెడ్లరేపాక, పహిల్వాన్‌పురం, తుర్కపల్లి, చిత్తాపురం, వలిగొండలో గ్రామ దేవతలకు బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. ముత్యాలమ్మ, బీరప్ప, అక్క మహంకాళి, బుగ్గ పోచమ్మ వంటి గ్రామదేవతల ఆలయాలను అందంగా అలకరించారు. మహిళలు బోనాలను డప్పువాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామదేవతలకు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రామన్నపేట: శ్రావణమాసం చివరిరోజు మండలంలోని పలుగ్రామాల్లో ప్రజలు బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ, మారెమ్మ, రేణుక ఎల్లమ్మ గ్రామ దేవతలకు మహిళలు బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ ఆశయసాధనకు కృషిచేయాలి



వలిగొండలో రాజీవ్‌గాంధీ జయంతిని నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

వలిగొండ: మాజీ ప్రధానమంత్రి, దివంగత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పోలేపాక జానకి రాములు, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బత్తిని నాగేష్, ఎన్ఎస్‌యూఐ మండల, పట్టణ అధ్యక్షులు ప్రవీణ్, కుందారపు శివ, నాయకులు బత్తిని లింగయ్య, మారగోని నర్సింహ, జూకంటి నర్సింహ, పాశం భగవంతరెడ్డి, రాచమల్ల తిరుపతయ్య, కాసుల వెంకన్న, బత్తిని వరుణ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : రాజీవ్‌గాంధీ స్ఫూర్తి దేశాభివృద్ధికి బాసటగా నిలిచిందని, ఆయన సేవలు చిరస్మరణీయమని బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొట్టం కరుణాకర్ రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ జయంతిని పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు భారత లవకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తడ్క వెంకటేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవకుమార్, మక్తాల నర్సింహాగౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల కృష్ణారెడ్డి, కీర్తి సంజీవ, జినుకల కుమార్, సోమల ఉపేందర్‌రెడ్డి, వంగూరి క్రిష్ణ, సీత పాండు, గుణిగంటి రమేష్, ఎడ్ల లింగస్వామి, బొడిగె లింగంగౌడ్, కొండ శివ, వంగూరి పాండు, రావుల అనిల్, సయ్యద్ ఎజాస్, గుణిగంటి గిరిగౌడ్, బొడిగె సాయి, చెర్కు ఆనంద్, తస్లీర్ ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ టౌన్: దేశంకోసం ప్రాణాలను త్యాగం



చౌటుప్పల్‌లో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



పోచంపల్లి రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చేసిన మహనీయుడు రాజీవ్‌గాంధీ అని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు మండల కేంద్రంలోని రాజీవ్ భవన్‌లో దివంగత ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ జయంది కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కార్యకర్తలు కంకణబద్దులు కావాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల వెంకట్‌రెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు గుండు మల్లయ్య గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షుడు పాశం సంజయ్‌బాబు, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రవీందర్, పట్టణకాంగ్రెస్ అధ్యక్షుడు పల్లం సత్యం, గ్రంథాలయ చైర్మన్ డి.ప్రకాష్‌గుప్త, బీమిడి రాంరెడ్డి, ఉబ్బు వెంకటయ్య, కొండ యాదగిరి, ఖయ్యూమ్, బీపీరాములు, జానీబాబు, చింతల రవీందర్ రెడ్డి, ఆవుల ఏసు, దశరథ, లింగస్వామి పాల్గొన్నారు.

గోరక్షగర్జన సభను విజయవంతం చేయండి

భూదాన్‌పోచంపల్లి : ఈనెల 23న జిల్లా కేంద్రమైన భువనగిరిలో నిర్వహించ తలపెట్టిన 'చలో గోరక్ష గర్జన' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గోసంరక్షణ సమితి, విశ్వహిందూ పరిషత్ జిల్లాఉపాధ్యక్షుడు బల్ల దుర్గాప్రసాదు కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని భక్తాంజనేయస్వామి దేవాలయంలోని గోశాలలో ఏర్పాటు చేసిన గోసేవా సంరక్షణ సమితి, విశ్వహిందూపరిషత్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బోగ విష్ణు, జెల్ది నర్సింహ, సీత పెద్ద సత్యనారాయణ, సకినాల నాగయ్య, బోగ సత్యనారాయణ, గంజి అంజయ్య, సీత రాజేంద్ర, చిట్టిమల్ల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు

చౌటుప్పల్ రూరల్: టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలం తాళ్లసింగారం గ్రామానికిచెందిన టీడీపీ కార్యకర్తలు పలువురు ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాజీసర్పంచ్ మారుపాక నర్సింహ, పోలేపల్లి రాములు, కూసుకుంట్ల అండాలు, మారుపాక అమృత, మారుపాక సత్తయ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో గుత్తా శ్రీధర్‌రెడ్డి, ఉడుతల నర్సింహ, గుండ్ల లక్ష్మయ్య, మార్క్, బొంగు శివశంకర్, సుక్క కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

చౌటుప్పల్, భూదాన్‌పోచంపల్లి, సంస్థాన్‌నారాయణపురం మండలాల వినియోగదారులు ఈనెల 19నుంచి 20వరకు బుకింగ్ చేసుకున్న వారికి సోమవారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయబడును.

సినిమాలు

చౌటుప్పల్

అంజిరెడ్డి - జయ జానకి నాయక
శ్రీనివాస - నేనే రాజు నేనే మంత్రి

భూదాన్‌పోచంపల్లి

సాయిరాం : పటేల్ సార్

గ్రామ దేవతలే గ్రామానికి రక్షకులు



చౌటుప్పల్‌లో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దంపతులు

చౌటుప్పల్ టౌన్ : గ్రామదేవతలే గ్రామానికి రక్షకులని ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామంలో మూడురోజుల పాటు నిర్వహించిన మర్ర మైసమ్మ, శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో ఆయన మాట్లాడారు. పూజల్లో బొమ్మిరెడ్డి రామిరెడ్డి, ఎంపీపీ చిల్లూరి ప్రభాకర్‌రెడ్డి, చిక్క నర్సింహ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండు మల్లయ్య గౌడ్, సుర్కంటి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌసుకొండ గ్రామంలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు యువ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జిట్టా బాలకృష్ణారెడ్డి హాజరై గ్రామదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో బండారు ప్రకాష్‌రెడ్డి, సర్పంచ్ ధరావత్ లక్ష్మణ్‌నాయక్, నాంపల్లి రవీందర్‌రెడ్డి, వంగేటి జంగారెడ్డి, వంగూరి స్వామి పాల్గొన్నారు.



పోచంపల్లిలో పూజల్లో పాల్గొన్న బాలకృష్ణారెడ్డి



సమ్మతమా.. సమరమా..

బస్వాపూర్, గంధమల్ల రిజర్వాయర్ల భూసేకరణ సన్నాహాలు
రాయిగిరిలో రేపు ప్రజాభిప్రాయ సేకరణ
నష్టపరిహారం తర్వాత సేకరణ ప్రక్రియ
మూకుమ్మడిగా కాదు.. ముంపు గ్రామాల్లో సమావేశాలకు డిమాండ్
నిర్వాసితులకు అండగా.. ఉద్యమానికి విపక్షాల సన్నద్ధం

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా గోదావరి జలాలను మళ్లించడానికి యాదాద్రి భువనగిరి జిల్లాలో చేపడుతున్న భారీ రిజర్వాయర్ల నిర్మాణానికి టెం డర్ల ప్రక్రియ పూర్తి కావడంతో జిల్లా అధికార యంత్రాగం భూసేకరణకు సన్నాహాలు చేస్తోంది. రెండు రిజర్వాయర్లకు, డిస్ట్రిబ్యూటర్ కాల్వలకు భూసేకరణ కోసం నిర్వాసితులతో ప్రజాభిప్రాయ సేకరణకు ముహూర్తం నిర్ణయించింది. ఈ నెల 22న భువనగిరి మండలం రాయిగిరి సమీపంలోని ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్న బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో నిర్వాసితులు రిజర్వాయర్ల నిర్మాణానికి సమ్మతిస్తారా.. వ్యతిరేకించి సమరబాట పడతారా? అనే అంశం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జిల్లాలో సాగునీటి అ వసరాలు తీర్చే రిజర్వాయర్ల నిర్మాణానికి భూసేకరణకు సహకరించాలని జి ల్లా అధికారులు ఒక వైపు కోరుతుండగా, తమకు చెల్లించే న్యాయమైన పరిహారం చెల్లింపులపై ప్రభుత్వపరంగా స్పష్టమైన హామీలు ఇచ్చి.. పునరావాస చర్యలు చేపట్టిన తర్వాతనే భూసేకరణ ప్రక్రియ ప్రారంభించాలని నిర్వాసితులు కోరుతున్నారు. ఈ మేరకు వారం, పది రోజుల క్రితం ముంపు ప్రభావిత గ్రామాల్లో సర్వేకు వెళ్లిన రెవెన్యూ, ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులను కూడా వెనక్కి పంపారు. ఈ నేపథ్యంలో రిజర్వారయర్ల నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై జిల్లావ్యాప్తంగా మూకుమ్మడిగా ఈనెల 22వ తేదీన సేకరించనున్న ప్రజాభిప్రాయ సేకరణ సభపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

-ఆంధ్రజ్యోతి- యాదాద్రి/ భువనగిరి రూరల్



బీయన్ తిమ్మాపురం గ్రామ వ్యూ

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి ప్రాథమికంగా 1,625 ఎకరాల భూమిని సేకరించాలని నిర్ణయించారు. ఈ రిజర్వాయర్ ముంపు ప్రాంతాన్ని కలుపుకుంటే దాదాపు 4 వేల ఎకరాల సేకరణ అవసరమని భావిస్తున్నారు. 9.86 టీఎంసీల సామర్థ్యం ఈ ప్రాజెక్టు కింద గంధమల్ల, ఇందిరానగర్, బీమరిగూడెం, చెక్కలగూడెం గ్రామాలతో పాటు వీరారెడ్డిపల్లిలో పాక్షిక రెవెన్యూ ప్రాంతం ముంపు ప్రభావితమౌతుందని భావిస్తున్నారు. అదే విధంగా ఈ రిజర్వాయర్ల ద్వారా సాగునీ టి సరఫరాకు జిల్లాలోని 11 మండలాల్లో కాల్వలను నిర్మించాల్సి ఉంది. ప్రాజెక్టులోని 15, 16 ప్యాకేజీల కింద కాల్వల నిర్మాణం చేపట్టనున్నారు.

భూసేకరణను వ్యతిరేకిస్తున్న నిర్వాసితులు..

రిజర్వాయర్ల నిర్మాణానికి ప్రభుత్వ యంత్రాంగం భూసేకరణ ప్రక్రియను ఒక వైపు వేగవంతం చేస్తుండగా, మరో వైపు ముంపు ప్రభావిత గ్రామాల నిర్వాసితులు ప్రభుత్వ చర్యను వ్యతిరేకిస్తున్నారు. రిజర్వాయర్ల నిర్మాణంతో తాము గూడు, కూడుకు దూరమౌతామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ భూములకు ప్రత్యామ్నాయంగా భూములు ఇవ్వాలని, మెరుగైన పునరావాసం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. తమకు చెల్లించే పరిహారం, పునరావాస చర్యలపై స్పష్టత ఇచ్చిన తర్వాతనే భూసేకరణ ప్రక్రియ చేపట్టాలని కోరుతున్నారు. రిజర్వాయర్లపై ప్రజాభిప్రాయ సేకరణను భువనగిరి మండలం రాయిగిరిలో ఏర్పాటు చేయడాన్ని నిర్వాసితులు వ్యతిరేకిస్తున్నారు. తమ గ్రామాల్లోనే సమావేశాలు ఏర్పాటు చేసి తమకు జరుగుతున్న అన్యా యాన్ని, నష్టాన్ని గుర్తించాలని కోరుతున్నారు.

నిర్వాసితులకు అండగా..

గంధమల్ల, బస్వాపూర్ భారీ రిజర్వాయర్ల నిర్మాణంలో ముంపు ప్రభావిత గ్రామాల ప్రజలకు అధికార టీఆర్ఎస్ మినహా ప్రతిపక్ష పార్టీలు అండగా ఉంటున్నాయి. సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ పార్టీల నాయకులు ఇప్పటికే గంధమల్ల, బస్వాపూర్ గ్రామాలను సందర్శించి అండగా ఉంటామని నిర్వాసితులకు భరోసా ఇచ్చారు. ఆదివారం యువ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జిట్టా బాలక్రిష్ణారెడ్డి బస్వాపూర్ గ్రామంలో ముంపు ప్రభావిత గ్రామాల నిర్వాసితులతో సమావేశమయ్యారు. నిర్వాసితులకు ప్రభుత్వం న్యాయమైన నష్టపరిహారం, మెరుగైన పునరావాసం, గ్రామంలోని వ్యవసాయాధారిత భూమిలేని కుటుంబాలకు, తరతరాలుగా జాగీర్దార్ భూములను సేద్యం చేసుకుంటున్న రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.



రిజర్వాయర్‌గా మారనున్న బస్వాపురం చెరువు

రెండు రిజర్వాయర్ల నీటి సామర్థ్యం 21.25 టీఎంసీలు..

రూ.2525 కోట్ల అంచనావ్యయం..

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కింద గోదావరి జలాలను మళ్లించి యాదాద్రి భువనగిరి జిల్లాలో నిల్వ చేయడానికి రెండు భారీ రిజర్వాయర్లను నిర్మించాలని ప్రతిపాదించారు. 21.25 టీఎంసీల నీటి సామర్థ్యంతో రెండు రిజర్వాయర్ల నిర్మాణానికి రూ.2,525 కోట్ల అంచనా వ్యయంతో టెండర్ ప్రక్రియ పూర్తి చేశారు. 2018 జూన్ నాటిని రిజర్వాయర్ల నిర్మాణాలు పూర్తి చేసి జిల్లాలో 2.50 లక్షల ఎకరాల ఆయకట్టును సాగులోని తీసుకురావాలన్నది ప్రభుత్వ లక్ష్యం. దీనిలో భాగంగానే జిల్లాలోని తుర్కపల్లి మండలం గంధమల్ల వద్ద సిద్ధిపేట జిల్లా సరిహద్దున 9.86 టీఎంసీల సామర్థ్యంతో రూ.825 కోట్ల అంచనా వ్యయంతో, భువనగిరి మండలం బస్వాపూర్‌వద్ద 11.39 సామర్థ్యంతో రూ.1700 కోట్ల అంచనా వ్యయంతో టెండర్ల ప్రక్రియ పూర్తి చేశారు.

అదే విధంగా కాళేశ్వరం ప్రాజెక్టు 15,16 ప్యాకేజీల కిందజిల్లాలోని 11 మండలాల్లో డిస్ట్రిబ్యూటరీ కాలువలను నిర్మించనున్నారు. అయితే ప్రభు త్వం ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలనే ఆదేశాలతో జిల్లా యంత్రాంగం ఈ రిజర్వాయర్లు, డిస్ట్రిబ్యూటరీ పనులకు అవసరమైన భూసేకరణ చేయడానికి సన్నాహాలు ముమ్మరం చేసింది.



భూములు పోతే బతకలేం...



గ్రామస్థులమంతా పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడి బతుకుతున్నాం. ఈ భూములు పోతే ఇక బతుకలేం. రిజర్వాయర్‌తో భూములు, ఇళ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం ఏమిస్తుందో స్పష్టమైన హామీ ఇవ్వాలి. కలెక్టర్ గ్రామాన్ని సందర్శించి గ్రామ సభ ఏర్పాటు చేసి మా సమస్యలు, మా డిమాండ్లను ఒప్పుకున్న తర్వాతనే పనులు చేపట్టాలి.

- ఎలుగల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్, గంధమల్ల

నిద్రాహారాలకు దూరమయ్యాం..



బీఎన్ తిమ్మాపూర్‌లోని మా సొంత ఆరు ఎకరాల భూమిని సాగుచేసుకుని బతుకుతున్నాం. బస్వాపూర్ రిజర్వాయర్‌లో మా ఆరు ఎకరాలు మునిగిపోతుందని తెలిసినప్పటి నుంచి ఇంటిల్లిపాది నిద్రకు, అన్నానికి దూరమయ్యాం. పాత డిజైన్ ప్రకారమే రిజర్వాయర్‌ను నిర్మించాలి. మా ఊరిని, మా బతుకులను నీట ముంచే ప్రాజెక్టు మాకు అవసరం లేదు.

- డొంకెన గండమ్మ, మహిళా రైతు, బీఎన్ తిమ్మాపూర్

మా బతుకులు ఆగమే..



మా తాత, తండ్రుల కాలం నుంచి ఊరిలో భూమి టనే నమ్ముకుని బతుకుతున్నాం. మా కుటుంబానికి ఉన్న ఆరు ఎకరాల భూమిని ప్రాజెక్టు కోసం తీసుకుంటారని అంటున్నారు. ఈ భూమి పోతే మా బతుకులు ఆగమే.. సర్కారు ఇచ్చే డబ్బుకు చుట్టుపక్కల ఎకరం, రెండు ఎకరాల భూమి కూడ రాదు. మా పిల్లల భవిష్యత్తు అంధకారమే..

- గుండ్ల గోపాల్, బీఎన్ తిమ్మాపూర్

రిజర్వాయర్లు.. కాలువకు 13,581 ఎకరాల భూసేకరణ..

దాదాపు ఎనిమిది ఆవాసాల ముంపు

బస్వాపూర్, గంధమల్ల రిజర్వాయర్ల నిర్మాణం, పదకొండు మండలాల్లో సాగునీటి కాల్వల తవ్వకాలకు 13,581 ఎకరాలు భూసేకరణ చేయాల్సి వస్తుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ మేరకు డ్రాఫ్ట్ సర్వే అంచనాలు రూపొందించిన అధికారులు తుది సర్వే చేసి.. నిర్వాసిత విస్తీర్ణ జాబితా రూపొందించాల్సి ఉంది. భువనగిరి మండలం బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణానికి 3,981.20 ఎకరాల భూమిని సేకరించాలని అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. 11.39 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్ నిర్మాణంతో భువనగిరి మండలం బీఎన్ తిమ్మాపూర్, వడపర్తి, బస్వాపూర్, యాదగిరిగుట్ట మండలం రాళ్ల జనగాం పరిధిలోని లప్పానాయక్ తండా, తుర్కపల్లి మండలం రుస్తాపురం రెవెన్యూ శివా రు ప్రాంతాలు ముంపునకు గురవవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు.


ప్రజాభిప్రాయ సేకరణ జరపాలి...



బస్వాపురం రిజర్వాయర్‌ను పాత డిజైన్ ప్రకారమే 0.8 టీఎంసీల సామర్థ్యంతోనే నిర్మించాలి. ముంపుకు గురవుతున్న బీయన్ తిమ్మాపురం గ్రామంలోనే ప్రజాభిప్రాయ సేకరణ చేపడితే గ్రామస్థుల కష్టనష్టాలు తెలుసుకునే అవకాశం అధికారులకు ఉంటుంది.

- ఎడ్ల సుమీల, సర్పంచ్, బీఎన్ తిమ్మాపూర్..

మెరుగైన పునరావాసం కల్పించాలి..



రిజర్వాయర్ నిర్మాణంతో ఊరంతా మునిగిపోతుంది. ఇళ్లు కోల్పోయిన వారికి మెరుగైన పునరావాసం కల్పించాలి. నిర్వాసితులకు పరిహారం చెల్లించిన తర్వాతే రిజర్వాయర్ నిర్మాణ పనులను ప్రారంభించాలి.


- గండయ్య, బీఎన్ తిమ్మాపూర్

ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి..



గ్రామంలోనే అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి. గ్రామంలో కాకుండా రాయిగిరిలో ప్రజాభిప్రాయ సేకరణ చేస్తామంటే మేం ఒప్పుకోం. ప్రజాభిప్రాయ సేకరణ 22న రాయిగిరిలో ఉందని గ్రామంలో దండోరా వేయించాలని మండల రెవెన్యూ అధికారులు చెప్పారు.

-అనుముళ్ల వెంకట్ రెడ్డి, సర్పంచ్, గంధమల్ల



బొజ్జ నింపని.. గణపయ్యలు

ప్రజలు ఎంతో భక్తిభావంతో పూజించే బొజ్జ గణపయ్య తన విగ్రహాలను తయారుచేసే కార్మికుల బొజ్జను నింపడం లేదు. ప్రతి ఏడాది వినాయక నవరాత్రోత్సవాలకు వివిధ డిజైన్లతో పీవోపీ విగ్రహాలను తయారు చేసే వారి పరిస్థితి అధ్వానంగా మారింది. విగ్రహాలు సిద్ధం చేయాలంటే పండుగకు ఆరు నెలల ముందు నుంచే విగ్రహాలను తయారు చేయాల్సి ఉంది.

వీటిని కనీసం 10 నుంచి 20 మంది తయారు చేసి విక్రయిస్తుంటారు. కొన్నేళ్లుగా విగ్రహాలు ఆశించిన స్థాయిలో అమ్ముడు పోనందున కార్మికులకు నష్టాలు వస్తున్నాయి. జిల్లాలో సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, తిరుమలగిరి ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను తయారు చేసే కేంద్రాలు ఉన్నాయి. రాజస్థాన్‌కు చెందిన కొన్ని కుటుంబాలు కోదాడ, హుజూర్‌నగర్, తిరుమలగిరిలలో వినాయక విగ్రహాలు తయారు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు.

- కలెక్టరేట్, సూర్యాపేట



- ఏడాది మొత్తం విగ్రహాల తయారీలోనే..
- ఆశించిన మేర అమ్ముడుపోక నష్టాలు
- ప్రభావం చూపుతున్న బంకమట్టి విగ్రహాల ప్రచారం
- ప్రతి ఏడాది జిల్లాలో 1500 విగ్రహాల తయారీ

జిల్లాలో 1500 విగ్రహాల తయారీ..

ప్రతి ఏడాది వినాయక చవితి పండుగను పురస్కరించుకుని జిల్లాలో సుమారు 1500 పీవోపీ వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. సూర్యాపేటలో 600, తిరుమలగిరిలో 200, కోదాడలో 400, హుజూర్‌నగర్‌లో 300 విగ్రహాలను తయారు చేస్తున్నారు. వీటి తయారీని ప్రతి ఏడాది జనవరి నుంచే ప్రారంభిస్తున్నారు. పండుగకు వారం రోజుల ముందే రంగులు వేస్తుంటారు.

శివారు ప్రాంతాల్లో స్థలాలను అద్దెకు తీసుకుని తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేసుకుని కార్మికులు తయారు చేస్తుంటారు. వర్షంలో వినాయక విగ్రహాలు తడిస్తే కరిగిపోయే అవకాశముంది. అందుకే తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

నష్టాల బాటలో..

విగ్రహాల తయారీదారరులు కొన్ని నెలలు మాత్రమే ఖాళీగా ఉండి అనంతరం విగ్రహాల తయారీలో తలమునకలవుతారు. ఒక్కో విగ్రహం తయారు చేయడానికి డిజైన్, ఎత్తును బట్టి రూ.2 వేల నుంచి రూ.10 వేలు ఖర్చవుతోంది. కొంతమంది భక్తులు హైదరాబాద్‌లో విగ్రహాలు కొనుగోలు చేస్తున్నారు. స్థానికంగా తక్కువ ధరకు ఇస్తేనే కొనుగోలు చేస్తున్నారు. దీంతో తయారీదారులకు నష్టాలు వస్తున్నాయి.

బంకమట్టి విగ్రహాల ప్రభావం కూడా..

పీవోపీతో తయారు చేసిన విగ్రహాలతో పర్యావరణానికి హాని జరుగుతోందని జరుగుతున్న ప్రచారం కూడా వీటి అమ్మకాలను దెబ్బతీశాయి. పలువురు బంకమట్టి విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. వీటి ప్రభావం పీవోపీ విగ్రహాలపై పడింది.



రసాయన పదార్థాల వాడకం తగ్గించాం..



పీవోపీ వినాయక విగ్రహాల తయారీలో గతంలో కంటే రసాయన పదార్థాల వాడకాన్ని తగ్గించాం. పర్యావరణ పరిరక్షణకు మేమూ కృషి చేస్తున్నాం. పీవోపీ విగ్రహాల తయారీలో జీవనం సాగిస్తున్న మాకు బంకమట్టితో విగ్రహాల తయారీ విధానంపై శిక్షణ ఇప్పించాలి. తయారు చేసిన తర్వాత మట్టి విగ్రహాలు ఎక్కువ రోజులు ఉండవు. వీటిని తయారు చేయడానికి ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించడంతో పాటు వీటిని కొలుగోలు చేసేటట్లు మాతో ఒప్పందం చేసుకోవాలి.

-వెంకన్న, పీవోపీ విగ్రహాల తయారీదారుడు, సూర్యాపేట



హెల్ప్‌లైన్ 181

● మహిళల రక్షణకు భరోసా ● 24 గంటల సేవలు ● ప్రభుత్వం మరో ముందడుగు

సూర్యాపేటక్రైం: ఒంటరిగా ఉన్నా.. గుంపులో ఉన్నా మహిళలకు వేధింపులు తప్పడం లేదు. అందుకు ఇప్పటికే మహిళల రక్షణకు షీ టీమ్స్ ఏర్పాటు చేసి ఆశించిన ఫలితాలు తెచ్చింది. ఇదే బాటలో ప్రభుత్వం హెల్ప్‌లైన్ 181ను అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా మహిళకు 24 గంటల రక్షణ సేవలు అందుబాటులో ఉంటాయి.

181 హెల్ప్‌లైన్ లక్ష్యం...

ఈ 181 హెల్ప్‌లైన్ కేంద్రం ద్వారా మహిళలు అనేక విధాలుగా లబ్ధి పొందవచ్చు. తమ సమస్యల పరిష్కారం కోసం ఈ నెంబరుకు ఫోన్ చేయవచ్చు. వేధింపులు, దాడులు, గృహహింస, వరకట్న వేధింపులు, ఈవ్‌టీజింగ్, హత్యలు, అత్యాచారాలు, లైంగికవేధింపులు, అక్రమ రవాణా వంటి విషయాల్లో ఈ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి రక్షణ పొందవచ్చు. ఏ వయసు మహిళలైనా దీని ద్వారా సేవలు పొందవచ్చు. నిరాదరణకు గురైన మహిళలకు తాత్కాలికంగా వసతికల్పించడంతో పాటు కౌన్సెలింగ్ ఇస్తారు.

సంక్షేమ పథకాలకు చేరువ చేయడానికి...

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళ అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలకు చేరువ చేయడానికి ఈ హెల్ప్‌లైన్ ఉపయోగపడుతుంది. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఒంటరి మహిళలకు పింఛన్లు, కేసీఆర్ కిట్లు, డబుల్‌బెడ్ రూం ఇళ్లు తదితర పథకాలను పొందడానికి హెల్ప్‌లైన్ కేంద్రం ఉపయోగపడనుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో...

181 హెల్ప్‌లైన్ కేంద్రం పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో కొనసాగనుంది. అయితే ఇప్పటికే 108 సేవలను జీవీకే- ఈఎంఆర్ఐ సంస్థ విజయవంతంగా నిర్వహిస్తున్నందున దీని నిర్వహణను కూడా ప్రభుత్వం ఈ సంస్థలకే అప్పగించింది. ఇప్పటికే శాంతిభద్రతలకు సంబంధించిన సమస్య ఏర్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించడానికి డయల్ 100 అందుబాటులో ఉంది. ఇక నుంచి 181 హెల్ప్‌లైన్ కేంద్రానికి ఫోన్ చేసినా ఈ సమాచారం సమీపంలోని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లనుంది.



జిల్లాలో మహిళలపై వేధింపులు ఇలా...

ఈవ్‌టీజింగ్ ఫిర్యాదుల విషయంలో పోలీసులు కౌన్సెలింగ్ ఇస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు మహిళలపై జరిగిన దాడులు, వేధింపుల కేసులు ఇలా ఉన్నాయి.

వరకట్న వేధింపుల కేసులు	420
అత్యాచారాలు	27
హత్యలు	09
లైంగిక వేధింపుల కేసులు	03
ఈవ్‌టీజింగ్‌లు	210



మహిళలకు ఎంతో ఉపయోగకరం...



రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన 181 హెల్ప్‌లైన్ కేంద్రం మహిళలకు ఎంతో ఉపయోగరం. ఇప్పటికే మహిళ రక్షణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన షీటీమ్స్ ద్వారా ఈవ్ టీజింగ్ గణనీయంగా తగ్గింది. జిల్లాలో మహిళకు భరోసా కల్పించేందుకు జిల్లాలో ప్రత్యేకంగా స్నేహిత టీమ్స్‌ను ఏర్పాటు చేశాం. సమస్యలతో బాధపడుతూ బయటికి చెప్పుకోలేక ఇళ్లలో మగ్గిపోతున్న ఎంతోమంది అబలలకు 181 హెల్ప్‌లైన్ కేంద్రం ఎంతో సహాయకారి. తమ కోసంప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తెలుసుకుకేందుకు దీని ద్వారా వీలుంది. ఈ హెల్ప్‌లైన్ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.

- జె. పరిమళహననూతన్, ఎస్పీ, సూర్యాపేట జిల్లా

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▸ ....
2. NGKI ▸ ....
3. DMBU ▸ ....
4. MEUT ▸ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▸ ....
2. తణంక్ష ▸ ....
3. త్తిడిఒ ▸ ....
4. సంవికా ▸ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.



సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటిమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.

మీకు తెలుసా?

షాంగై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.



'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్(సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. 'ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

రోబోట్ డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్‌తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు.

ఔనా!



వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

అప్పారావు : ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!!

టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

చుక్కలు కలపండి



మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

జవాబులు

చెప్పగలరా? : పాయసం
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. తక్షణం 3. ఒత్తిడి 4. వికాసం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE

విజయవంతమైన 2వ వారం



- ASIAN CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
- ASIAN GPR MULTIPLEX - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
- ASIAN అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
- ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
- ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
- ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
- ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
- PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
- PVR INORBIT MALL 10.20,1.30,4.40,7.50,11.00
- PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
- PVR CENTRAL MALL ఎ/సి - 10.20,1.30,7.50,11.00
- PVR FROUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
- INOX GVK 11.15,1.00,4.10,7.25,10.40
- INOX 10.50,12.55,4.00,7.05,10.10
- BIG Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
- BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
- Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25
- Cinépolis CCPL MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30
- Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30
- TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15
- Cine Planet కొంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
- MIRAJ CINEMAS 11.30,2.30,8.00,11.00
- ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
- MULTIPLEX SVK LANGAR 11.00,4.30,7.30,10.00
- ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
- GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- వరంగల్ 12.45,3.55,7.05,10.15
- SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

శాంతి 70 - నారాయణగూడ
11.15,2.15,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
11.15,2.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం
11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం
11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
11.00,2.00,6.00,9.00

నాగేంద్ర - కర్మన్‌ఘాట్
12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్
11.00,2.00,6.00,9.00

రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
11.00,2.00,6.00,9.00

శారద 70 ఎ/సి - కాప్రా
11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
11.15,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్
11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్
11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ ఇస్నాపూర్ మ్నియ - ఖైరతాబాద్
11.00,2.00,6.00,9.00

నర్తకి 70 ఎ/సి - అల్వాల్
11.30,2.30,6.30,9.30

ఆరాధన ఎ/సి - తార్నాక
11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్
11.00,2.00,6.00,9.00

విజేత 70 ఎ/సి - బోరబండ
11.00,2.00,6.00,9.00

సూపర్ ఎ/సి - బాలాపూర్
11.00,2.00,6.00,9.00

రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
11.00,2.00,6.00,9.00

సంతోష్ - ఇబ్రహీంపట్నం
11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
11.00,2.00,6.00,9.00

ఈ నెల 25న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	ASIAN CINEPRIDE లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
BIG Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
BIG Cinemas SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	ASIAN SHAH షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	INDRA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	మరియు మీ అభిమాన థియేటర్లలో

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల - కరీంనగర్ | ఆదిత్య 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45,1.00,3.15,5.30,11.00	సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20	సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40	సినీపోలీస్ మంత్రమాల్ - అంత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45	టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20	సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50	ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30	బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట 11.30,5.00,10.50PM	ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM	బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM	ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00	మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM	ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20	సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM	ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
		ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15 | **శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర** 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరా సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

ఈనెల 24న
బ్రహ్మాండమైన విడుదల



సంధ్య
70 ఎంఎం ఏ/సి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	T ఏ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఏ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	ASIAN లక్ష్మీకళ ఏ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఏ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఏ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN రాధిక ఏ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఏ/సి - మియాపూర్
లియోనియో - శామీర్‌పేట్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	ASIAN షా షహెన్‌షా ఏ/సి చింతల్
Cinépolis CCPL ఏ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఏ/సి - సికింద్రాబాద్	SVC ప్రతిమ ఏ/సి - కరీంనగర్
Cine Planet మల్టీప్లెక్స్ ఏ/సి - కొంపల్లి	S2 ఎస్2 సినిమాస్ - వరంగల్
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	

మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం



సంధ్య
35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00	SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30	కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.00,2.00,7.45,10.45
PVR INORBIT MALL మాదాపూర్ - 1.40,10.40
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.50,4.10
PVR CENTRAL MALL పంజాగుట్ట ఏ/సి - 1.45,10.30
PVR FORUM MALL 11.05,4.20,7.30,10.45
INOX GVK ఏ/సి - 1.35,4.25,10.15
INOX కాచిగూడ ఏ/సి - 4.30,10.30
Big Cinemas AMEERPET అమీర్‌పేట్ - 4.20,10.20
Big Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20PM
Cinépolis KUKATPALLY ఏ/సి - కూకట్‌పల్లి 2.15,7.40
Cinépolis CCPL - MALKAJGIRI ఏ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40
Cinépolis ATTAPUR అత్తాపూర్ 10.20,4.20,7.15
ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఏ/సి - 10.50,4.30,10.20
ASIAN 10.50,4.30,7.30
ASIAN RADHIKA కాప్రా - 10.50,4.25,10.20
ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,7.40,10.30
Cine Planet 10.35,4.25,7.10
MIRAJ ఏ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00
MULTIPLEX BVK LB.NAGAR 11.00,2.00,10.20
ASIAN హన్మకొండ - 10.40,4.30,10.25
GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40
SVC ఏ/సి - కరీంనగర్ 4.30,10.25
S2 - వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట
11.30,2.30,6.30,9.30
సినీటౌన్ - మియాపూర్
11.15,6.15 PM
శివ - దిల్‌సుఖ్‌నగర్
11.15,6.15 PM
షా - హెచ్ఎంటి చింతల్
2.15,9.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్
11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా
11.00,2.00,6.00,9.00
భుజంగ ఏ/సి - జీడిమెట్ల
11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఏ/సి - కర్మన్‌ఘాట్
12.00,3.00,7.00,10.00
శ్రీకృష్ణ ఏ/సి - ఉప్పల్
11.00,2.00,6.00,9.00
విష్ణు ఏ/సి - వనస్థలిపురం
11.15,2.15,6.15,9.15

గెలాక్సీ ఏ/సి - టోలిచౌకి
11.00,2.00,6.00,9.00
SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు
11.00,2.00,6.00,9.00
స్వప్న 70 - కాటేదాన్
11.15,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్
11.00,2.00,6.00,9.00
సత్యం ఏ/సి - అమీర్‌పేట్
11.45,2.45,6.45,9.45
శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్
11.00,2.00,6.00,9.00
కళ్యాణి - బోయిన్‌పల్లి
11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం
11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఏ/సి - శంషాబాద్
11.30,2.15,6.30,9.15
వెంకటసాయి - కీసర
11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
Cinemax AMEERPET అమీర్‌పేట్ - 10.20,5.00
Cinemax SHAMEERPET శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కోంపల్లి - 1.25,4.15,10.15
MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
MULTIPLEX BVK L.B.NAGAR ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
SVC కరీంనగర్ - 6.15,9.15
వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహన్ షా 70 ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15
PVR - మాదాపూర్ 1.00,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30
Cinemax AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM
Cinépolis ATTAPUR - అత్తాపూర్ 7.35PM
TIVOLI 11.00,10.00PM
Cine Planet - కొంపల్లి 1.50,7.40PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM
ASIAN - ఉప్పల్ 1.45,7.45
T ఇసిఐఎల్ - 2.15,9.15
INOX - బంజారాహిల్స్ 2.25,7.25
INOX ఎంపి - కాచిగూడ 4.20PM
ASIAN - కూకట్‌పల్లి 7.30PM
ASIAN - అత్తాపూర్ 1.30PM
ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX BVK - ఎల్‌బినగర్ 2.00,7.30
Cinetown - మియాపూర్ 2.30PM
ASIAN - హన్మకొండ - 4.50PM
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ - కరీంనగర్ | SVC దేవి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మీ ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

హైవేపై భారీ దారి దోపిడీ

●డ్రైవర్‌ను చితకబాది రూ. 4కోట్ల పైగా విలువ గల సిగరెట్‌ల కార్టన్ల అపహరణ

చౌటుప్పల్ రూరల్: జాతీయరహదారిపై దుండగులు భారీ దారి దోపిడీకి పాల్పడ్డారు. కంటేనర్ లారీ డ్రైవర్‌ను చితకబాది రూ.4కోట్లకుపైగా విలువగల సిగరెట్ ప్యాకెట్లను అపహరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్‌లోని ముషీరబాద్ నుంచి ఐటీసీ కంపెనీ నుంచి కెఎ 002ఎబీ 1200 కంటేనరల్ లారీలో 640కార్టన్‌లతో కంటేనర్ లారీ శనివారం అర్ధరాత్రి బయలుదేరింది. హయత్‌నగర్ మండలం పెద్ద అంబర్‌పేట దాటగానే రెండు సుమోల్లో 20 మంది యువకులు లారీని అడ్డగించారు. డ్రైవర్‌ను చితకబాది లారీని హైజాక్ చేశారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం వద్ద జాతీయ రహదారి పక్కన లారీని నిలిపి వేశారు. ఎలాంటి అనుమానం రాకుండ సిగరెట్ కార్టన్‌లను మరో లారీలోకి ఎక్కించారు. డ్రైవర్‌ను చితకబాది అక్కడే వదిలేశారు. కంటేనర్ లారీతో దుండగులు పరారయ్యారు. డ్రైవర్ అఖిలేష్ యాదవ్ మల్కాపురంలోని దాబాల వద్దకు చేరుకున్నాడు. జరిగిన విషయం దాబా యజమానులకు చెప్పగా దాబా యజమానులు చౌటుప్పల్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. ఆదివారం డీసీపీ యాదగిరి, ఏసీపీ స్నేహితలు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం పోలీసులను రప్పించి వివరాలు సేకరించారు. కేసును హయత్‌నగర్ పోలీసులకు అప్పగించారు.

'ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం'

ఆత్మకూరు(ఎం): దళిత, బీసీ, మైనార్టీల సంక్షేమాన్ని తెలంగాణ ప్రభుత్వం విస్మరించిందని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధానకార్యదర్శి మేడి పాపయ్య ఆరోపించారు. ఈ నెల 29న యాదాద్రి జిల్లాలో నిర్వహించే టిమాస్ ఫోరం ఆవిర్భావ సభ పోస్టర్‌ను ఆదివారం మండల కేంద్రంలో ఆవిష్కరించి మాట్లాడారు. అధికారంలోకి రాక ముందు ఎన్నికల మేనిఫెస్టోలో డబుల్ బెడ్ రూం ఇళ్లు, మూడెకరాల భూమి ఇస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని ఆరోపించారు. ఎస్సీ, బీసీ సబ్‌ప్లాన్‌కు కేటాయించిన కోట్లాది నిధులను దారి మళ్లించారని విమర్శించారు. రాష్ట్రంలో దళిత, బహుజనులపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. జిల్లాలో కుల, మత తారతమ్యం లేకుండా టీమాస్ ఫోరంలో చేరి ప్రజాసమస్యలపై పోరాడటానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈనెల 29న యాదాద్రిభువనగిరి జిల్లాలో నిర్వహించే టీమాస్ ఫోరం ఆవిర్భావ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు రచ్చ గోవర్ధన్, టీమాస్ మండల కోఆర్డినేటర్ కె.రమేష్, బుడిగ సంఘాల ఆలేరు నియోజకవర్గ అధ్యక్షుడు కొండపల్లి అబ్బసాయిలు, టీఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి జి.రాములు, మండల అధికార ప్రతినిధి కె.రామచంద్రు, సిహెచ్.నాగరాజు, ఎం.శ్రీను, ఎం.కిష్టయ్య, రవీందర్, అనిల్, దుర్గయ్య పాల్గొన్నారు.



దర్శన క్యూలైన్లలో భక్తుల రద్దీ



స్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు



కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

యాదాద్రికి పోటెత్తిన భక్తులు

- **కిక్కిరిసిన దర్శన క్యూలైన్లు...**
- **సందడిగా ఆలయ మండపాలు.. తిరువీధులు**

యాదాద్రి టౌన్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి సన్నిధి ఆదివారం యాత్రికులతో పోటెత్తింది. మొక్కు తలనీలాల సమర్పణ.. ఆర్జిత సేవలు..వ్రత పూజలు.. దర్శనాలతో క్షేత్రం భక్తజన సంద్రాన్ని తలపించింది. శ్రావణ మాసం ముగుస్తుండడం, వారాంతం కావడంతో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఇష్టదేవుడి దర్శనాల కోసం క్షేత్ర సందర్శనకు తరలివచ్చారు. దీంతో ఆలయం, ఆలయ తిరువీధులు, దర్శన క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. స్వామి ధర్మదర్శనాలలో సుమారు 4 గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో ఆర్జిత సేవోత్సవాల్లో పాల్గొనడంతో ఆలయ మండపాలలో సందడి వాతావరణం నెలకొంది. స్వామి నిత్యకల్యాణోత్సవంలో 114 మంది భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. రద్దీ దృష్ట్యా వాహనాలను కొండకింద తులసీకాటేజ్ ప్రాంతంలో పార్కింగ్ చేసి ఆర్టీసీ బస్సులో కొండపైకి చేరుకున్నారు. అదే విధంగా స్వామిని ఆదివారం ఆర్‌అండ్‌బీ ఈఎన్‌సీ రవీందర్‌రావు, ఏసీపీ సాదు మోహన్‌రెడ్డి వేర్వేరుగా దర్శించకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వారికి అర్చకులు ఆలయ మండపంలో ఆశీర్వచనం నిర్వహించారు.

పాతగుట్ట ఆలయంలో...

అనుబంధ పాతగుట్ట ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. ప్రధానాలయం పునర్నిర్మాణ పనులు కొనసాగుతుండడంతో పాతగుట్ట ఆలయాన్ని సందర్శించిన భక్తులు కొండపైన పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వయంభువులను కొలుస్తూ ఆర్జిత సేవోత్సవాల్లో పాల్గొన్నారు. ఆలయంలో నిజాభిషేకం, నిత్యార్చనలు, కల్యాణోత్సవ పర్వాలు ఆగమ శాస్త్రరీతిలో వైభవంగా జరిగాయి.

లక్ష్మీనృసింహుడికి శాస్త్రోక్తంగా నిత్యారాధనలు...

పంచనారసింహుడు యాదాద్రి లక్ష్మీనృసింహుడికి ఆదివారం నిత్యారాధనలు శాస్త్రోక్తంగా జరిగాయి. వేకువజామున స్వామికి సుప్రభాతం, బిందెతీర్థంతో పూజలు చేపట్టి బాలాలయంలోని కవచమూర్తులకు హారతి నివేదనలు చేశారు. మండపంలో ఉత్సవమూర్తులను అభిషేకించి తులసీ దళాలతో అర్చించారు. అనంతరం సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవ పర్వాలు ఆగమ శాస్త్ర రీతిలో కొనసాగాయి. వ్రత మండపంలో సత్యదేవుడి వ్రతాలు, శివాలయంలో పరమేశ్వరుడికి నిత్యారాధనలు స్మార్త సంప్రదాయ పద్ధతిలో జరిగాయి.

నిత్య ఆదాయం రూ. 26.34 లక్షలు

స్వామికి ఆదివారం భక్తుల నుంచి 26లక్షల 34వేల 314 రూపాయల ఆదాయం సమకూరింది. ప్రధాన బుకింగ్ ద్వారా రూ.2,19,140, ప్రత్యేక దర్శనాల ద్వారా రూ.5,86,650, వ్రతపూజల ద్వారా రూ.2,42,000, కళ్యాణ కట్ట ద్వారా రూ.80,000, గదుల విచారణ ద్వారా రూ.1,14,670, ప్రసాదాల విక్రయం ద్వారా రూ.10,64,565, శాశ్వత పూజల ద్వారా రూ.8,232 వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.



హరిత కాటేజ్‌లో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

అభివృద్ధి పనులను పరిశీలించిన వైటీడీఏ సాంకేతిక కమిటీ బృందం

యాదాద్రి ఆలయ పునర్నిర్మాణ పనుల పురోగతిని వైటీడీఏ సాంకేతిక కమిటీ బృందం ఆదివారం పరిశీలించింది. బృందం సభ్యులు ప్రధానాలయం, ముఖమండపం, ఆలయ రాజగోపురాలు, రక్షణగోడ, ఆలయ ప్రాకారాలు జరుగుతున్న ప్రాంతాల్లో కలియదిరిగి పనులను పరిశీలించారు. పనులు వేగిరం కావాలని నిర్మాణ సంస్థల ప్రతినిధులకు, శిల్పి కాంట్రాక్టుదారులకు సూచించారు. అనంతరం కొండపైన హరిత కాటేజ్‌లో ఆర్కిటెక్ట్‌లు, స్థపతులు, శిల్పి కాంట్రాక్టర్‌లు, ఆర్ అండ్ బీ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానాలయ విమానగోపురం నిర్మాణంపై ప్రధానంగా చర్చించి, మరో వారం రోజుల్లో ఆలయ విమాన గోపురం నిర్మాణ పనులకు శ్రీకారం చేట్టేందుకు సన్నాహాలు చేపడుతున్నట్టు తెలిసింది. సమీక్షలో ఈఎన్‌సీ రవీందర్‌రావు, సాంకేతిక కమిటీ సభ్యులు బాబూరావు, శ్రీలక్ష్మి, ఆర్కిటెక్ట్‌లు ఆనంద్‌సాయి, మధు, లక్ష్మీనారాయణ, వెంకట్, స్థపతి ఆనందాచారి వేలు, ఆర్ అండ్ బీ ఎస్ఈ బాలస్వామి, ఈఈ వసంత్‌నాయక్, డీఈలు వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, దేవస్థాన సిబ్బంది ఉన్నారు.

తెలంగాణకు తలమానికంగా యాదాద్రిక్షేత్రం

- **మండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి**



సుధాకర్‌రెడ్డికి ప్రసాదం అందజేస్తున్న అర్చకులు

ఆలయ పునర్నిర్మాణం తర్వాత యాదాద్రి క్షేత్రం తెలంగాణకు తలమానికంగా నిలుస్తుందని ఎమ్మెల్సీ, మండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన కుటుంబ సమేతంగా స్వామిని దర్శించుకున్నారు. అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆయన బాలాలయంలోని కవచమూర్తుల చెంత సువర్ణ పుష్పార్చన పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన కొండపైన ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిని స్థపతి ఆనందాచారి వేలు, ఆర్కిటెక్ ఆనందసాయి వివరించారు. వచ్చే బ్రహ్మోత్సవాలలోపు భక్తులకు ప్రధానాలయంలో స్వయంభువుల దర్శనాలు ఉంటాయని ఆకాంక్షిస్తున్నాని చెప్పారు.

యాదాద్రి అభివృద్ధి హర్షనీయం : ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డి



ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డికి ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు

యాదాద్రిక్షేత్రాన్ని ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దుతున్న సీఎం కేసీఆర్ కృషి హర్షణీయమని ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన యాదాద్రి క్షేత్రాన్ని కుటుంబ సమేతంగా సందర్శించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆయనకు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆయన నిత్యకల్యాణోత్సవంలో పాల్గొని మొక్కులు చెల్లించకున్నారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆయన ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో యాదాద్రి ప్రపంచ ఆధ్మాత్మిక కేంద్రంగా నిలుస్తుందన్నారు. అలాగే భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా యాదాద్రి చుట్టూ నాలుగు లైన్ల రహదారులు నిర్మించడం అభినందనీయమన్నారు.

స్వామి సేవలో వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పార్థసారథి



పార్థసారథిని ఆశీర్వదిస్తున్న అర్చకులు

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐఏఎస్ అధికారి పార్థసారధి దర్శించుకున్నారు. ఆయన బాలాలయంలో ప్రతిష్ఠా అలంకార మూర్తుల వద్ద పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు ఆయనకు స్వామి ఆశీస్సులు అందజేశారు. ఆయన వెంట పర్యవేక్షకులు రాజన్‌బాబు, మల్లేశ్. సిబ్బంది ఉన్నారు.

బునాదిగాని కాల్వ కోసం ఉద్యమం



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి శ్రీరాములు

ఆత్మకూరు(ఎం) : మండలంలో అసంపూర్తిగా ఆగిపోయిన బునాదిగాని కాల్వ నిర్మాణం పూర్తి చేసి సాగునీరు అందించే విధంగా సీపీఐ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాన్ని నిర్వహించనున్నట్టు సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సీపీఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. బునాదిగాని కాల్వ అసంపూర్తిగా ఆగిపోవడంతో ఆత్మకూరు, మోత్కూరు మండలాలకు వేలాది ఎకరాలకు సాగునీరు అందే అవకాశం రైతులు కోల్పోతున్నారన్నారు. దశాబ్దకాలంగా కాల్వ ద్వారా సాగునీరు అందుతుందని ఎన్నో ఆశలతో రైతులు ఎదురు చూస్తున్నారన్నారు. ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు మారినా బునాదిగాని కాల్వ పరిస్థితి మాత్రం మారడం లేదన్నారు. కాల్వను వెడల్పు చేయడానికి ప్రభుత్వం నిధులు విడుదల చేసినట్టు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అనేక సందర్భాల్లో చెప్పారు గానీ నేటికీ కాల్వ నిర్మాణ పనులు ప్రారంభించిన దాఖలాలు కనిపించడం లేదన్నారు. త్వరలోనే బునాదిగాని కాల్వకు సంబంధించిన అధికారులతో సమీక్షించి, తమ పార్టీ ఆధ్వర్యంలో కాల్వను పరిశీలించనున్నట్టు చెప్పారు. కాల్వ సాధన కోసం ఉద్యమించాలని సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి ఉప్పల ముత్యాలు, జె.దయాకర్‌రెడ్డి, ఎస్.లింగారెడ్డి, జి.సిద్ధులు, పి.లక్ష్మీనారాయణ, కె.సత్తయ్య, అయిలయ్య, పి.బందయ్య, జి.రాజమణి, ఎం.వెంకటేశం, బి.జెన్నయ్య పాల్గొన్నారు.

మైనార్టీ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు

రాక్ క్లైంబింగ్‌లో శిక్షణ

- **కిలిమాంజారో పర్వతారోహణ లక్ష్యమంటున్న బాలికలు**



మొదటి రోజున పర్వతారోహణలో బేసిక్స్‌పై శిక్షణ



శిక్షణకు వచ్చిన మైనార్టీ ఆశ్రమ పాఠశాలల విద్యార్థినులు

భువనగిరి టౌన్ : సాహస క్రీడలకు నెలవుగా మారిన భువనగిరి ఖిల్లాపై మైనార్టీ ఆశ్రమ పాఠశాలల విద్యార్థినులకు రాక్ క్లైంబింగ్ శిక్షణ ఆదివారం ప్రారంభమైంది. రాష్ట్రంలోని 31 జిల్లాలలోని మైనార్టీ బాలికల ఆశ్రమ పాఠశాలల నుంచి ఎంపిక చేసిన 70మంది బాలికలకు పర్వతారోహణపై 5రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. మొదటి రోజున పర్వతారోహణపై ప్రాథమిక శిక్షణ ఇచ్చారు. రాక్ క్లైంబింగ్, రాప్లీంగ్‌తో పాటు రోజువారిగా భోధన తరగతులు నిర్వహించనున్నారు. రాక్ క్లైంబింగ్ శిక్షణలో ప్రతిభ చూపిన 10మంది బాలికలకు డార్జిలింగ్, లడక్‌లో తదుపరి శిక్షణ ఇస్తారు. అందులో ప్రతిభ చూపిన బాలికలను కిలిమాంజారో పర్వతారోహణకు ఎంపిక చేస్తారు. బాలికల శిక్షణ అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీ ఆశ్రమ పాఠశాలల నుంచి ఎంపిక చేసిన బాలురకు రెండు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. భువనగిరి రాక్ క్లైంబింగ్ స్కూల్ ప్రిన్సిపల్ బి శేఖర్‌బాబు నేతృత్వంలో ఖిల్లాపై 80, 100, 300 ఫీట్ల ఎత్తుతో శిక్షణ ఇస్తున్నారు. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన ఆనంద్, ఇటివలే కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన శ్రీకుమార్, అరుణ్, రాఖేశ్ కోచ్‌లుగా వ్యవహరిస్తున్నారు. కార్యక్రమంలో టీఎంఆర్ఐఈఎస్ క్రీడల అధికారి సోమేశ్వర్, పీడీలు ప్రభాకర్ రెడ్డి, రాజేందర్‌గౌడ్, నిర్మల, ప్రిన్సిపల్ అలీ మోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.